



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

గురువారం | 11 సెప్టెంబరు 2025 | పేజీలు 8





## ప్రజా సంక్షేమం, అభివృద్ధి

# కూటమి లక్ష్యం

### అనంతపురంలో 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' సభ బ్లాక్ బస్టర్ - సీఎం, డిప్యూటీ సీఎంలకు స్వాగతం పలికిన నాయకులు

సూర్యప్రతినిధి, ఒంగోలు

అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ బ్లాక్ బస్టర్‌గా నిలిచిందని జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. బహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ సూపర్ హిట్ అయ్యాయని తెలిపారు. అక్కాచెల్లెమ్మల కోసం దీపం-2 పథకం కింద సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలను కలిపి రైతులకు సంవత్సరానికి రూ.20 వేలు, తల్లికి వందనం పథకంతో ఇంట్లో ఉన్న ప్రతి విద్యార్థికి రూ.15 వేలు, స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి లక్షలాది ఆడబిడ్డలకు, కార్మిక మహిళలకు ఊరట కల్పించామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు,6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. రాబోయే దసరా పండుగ నుంచి ఆటో సోదరులందరికీ సంవత్సరానికి రూ.15 వేలు అందిస్తున్నట్లు వెల్లడించారు.







**సీఎం, డిప్యూటీ సీఎంకు స్వాగతం**

అనంతపురం సభలో పాల్గొనేందుకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఎం.ఎం.కొండయ్య, ఏలూరి సాంబశివరావు, ముత్తుముల అశోక్‌రెడ్డిలు, దామచర్ల జనార్ధన్, సత్యలు ఘన స్వాగతం పలికారు.



'సూపర్ సిక్స్.. సూపర్ హిట్'పై
కనిగిరిలో విజయోత్సవ సంబరం

4 లో...

### డిప్యూటీ సీఎం పర్యటనకు భారీ బందోబస్తు

**ప్రధాన మార్గాలలో పోలీసుల నిఘా**

**పోలీస్ సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన ఎస్పీ తుషార్ డూడి**

సూర్యప్రతినిధి, బాపట్ల



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ జిల్లా పర్యటన నేపథ్యంలో పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించారు. బందోబస్తు విధుల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బాపట్ల జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని ప్రదేశాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. హెలిప్యాడ్, కాన్వాయ్, రోప్ పార్టీలు, చెకింగ్ పాయింట్లు, ట్రాఫిక్ మళ్లింపు ప్రదేశాలు, తాటి మొక్క నాటే ప్రదేశం, నగరవనంలోని అమరవీరుల స్మారక స్థూపం, అమరవీరుల కుటుంబాలతో సమావేశం జరిగే ప్రదేశం తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ట్రాఫిక్, వాహనాల పార్కింగ్ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అందరూ సమయపాలన పాటిస్తూ, కేటాయించిన ప్రదేశాల్లో సంయమనంతో, సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తినపుడు వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విధుల్లో అలసత్వం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డిఎస్పీ ఎం.డి.మోయిన్, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ జి.నారాయణ, బందోబస్తుకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల్లో ఆర్డీవో తనిఖీలు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: యూరియా పక్కదారి పట్టకుండా రైతులకు సక్రమంగా అందించాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ పై ఉంది అని ఆర్డీఓ రామలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని గూడవల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహాయక సంఘం, చెరుకుపల్లి మన గ్రోమోర్ ఎరువుల దుకాణాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా రైతులకు అందకుండా కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. వచ్చిన యూరియా ను టోకెన్ సిస్టం ద్వారా పాస్ పుస్తకం చూసి రైతులకు యూరియా అందించాలని ఆమె అధికారులకు సూచించారు. రైతులు యూరియా దొరకదు అని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు రెండు రోజుల్లో కావాల్సిన అంత యూరియా అందుబాటులో ఉంటుంది అని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ ఫరూక్, ఏఈఓ రామకృష్ణ, గూడవల్లి సొసైటీ అధ్యక్షులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## లింగ అసమానతలపై అవగాహన: సిడిపిఓ

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ లింగ అసమానతలు,అంగ వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌అధికారిని ఏ లక్ష్మీదేవి అన్నారు.బుధవారం అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ కార్యాలయంలో జరిగిన అమృతలూరు, చుండూరు అంగన్వాడి కార్యకర్తల సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ మహిళలు బాలికలపై ఉన్న లింగ వివక్షత పక్షపాత భావాలను తొలగించే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడి సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు. బాలురు మరియు బాలికలలో చిన్నతనం నుండే సమభావాన్ని పెంపొందించాలన్నారు.మహిళలు యొక్క ఆర్థిక సామాజిక సాధికారతల కు లింగ సమానత్వం ఎంత అవసరమో వివరించారు. పోషణ వాటికల్లో భాగంగా సొంత భవనాలు కలిగిన అంగనవాడి కార్యకర్తలు ఆకుకూరలు విరివిగా పెంచాలన్నారు.అంగన్వాడీ పిల్లలకు పీపీ 1,పీపీ 2 విద్యా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కిశోరి బాలికలకు రక్త హీనత రాకుండా ప్రభుత్వం అందిస్తున్న ఐరన్ మాత్రలను అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో ప్రతినెలా ఈ సి సి ఈడి కార్యక్రమాలను నిర్వహిస్తుంద న్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నాంచారమ్మ, విజయలక్ష్మి,పద్మావతి, శకుంతల, అంగన్వాడి కార్యకర్తలు పద్మావతి,సావిత్రి,నాగేంద్రమ్మ, సుజాత, అరుణ, మహాలక్ష్మి,ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు యూరియా పంపిణీ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వ్యవసాయం చేసే ప్రతి ఒక్క రైతు అధికారుల సూచనల మేరకు వ్యవసాయ పద్ధతులు పాటిస్తే మీ యొక్క పొలాలకు తక్కువ పెట్టుబడులను వాడి అధిక దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి సిహెచ్. విజయరజు రైతులకు సూచించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ప్రజ్ఞం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు నిర్వహించి రైతులకు వ్యవసాయ పద్ధతులు పై పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు సేవా కేంద్రం ద్వారా రెండవ విడతగా 270 యూరియా కట్టలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రతి పంచాయతీలో వారు ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంత నిర్మించుకోవాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మండల స్పెషల్ అధికారి అర్జున్ నాయక్ అన్నారు బుధవారం మండలంలోని మొగళ్లూరు పంచాయతీలోని బూడిద పాలెం, మొగులూరు పల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మించిన ఇంకుడు గుంతలను మండల స్పెషల్ అధికారి అర్జున్ నాయక్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా పరిశీలించారు. మండల స్పెషల్ అధికారి అర్జున్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇంకుడు గుంతల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి పెట్టిందని మండలంలో ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఇంకుడు గుంతల వలన భూగర్భ జలాలను సంరక్షించుకునేందుకు, ఇంకుడు గుంతల వలన వర్షపు నీరు గుంతలోకి చేరుతుందని చేరటం వలన భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. అందువలన ప్రతి ఒక్కరు ఇంకుడు గుంత నిర్మించుకోవాలన్నారు. గుంతల ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణాల్లో ఎటువంటి అవకతవకలు జరగకూడదని జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ప్రతి ఇంకుడు గుంత పారదర్శకంగా నిర్మించుకునే విధంగా క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ సిబ్బంది పరిశీలించాలన్నారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి అర్జున్ నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా మండల కేంద్రమైన వెలిగండ్లలోని ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మండల ప్రత్యేక అధికారి అర్జున్ నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి కొండయ్య, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ఔట్రిచ్‌పై అధికారులకు అవగాహన



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బుర్రి చంద్రశేఖర్, తహసీల్దార్ కెకె కిషోర్, వ్యవసాయ అధికారి జ్యోత్స్న దేవి అధ్యక్షతన జిల్లా బీసీ వెల్ఫేర్ తర్లుపాడు మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్.నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన యూరియా ఔట్రిచ్, నల్ల బర్లీ నిషేధం, భూసారం విఆర్ఓ లు, పంచాయితీ కార్య దర్శులు, విఏఓలకు, ఎరువుల దుకాణదా రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్.నిర్మల జ్యోతి మాట్లాతు యూరియాను అధికంగా ఉపయోగించడం వల్ల నేల సారం తగ్గడం, యూరియాను ఎక్కువగా వాడితే నేల ఆమ్ల స్వభావాన్ని సంతరించు కుం టుందన్నారు. రసాయన ఎరు వుల వల్ల కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓలు, విఏఓ లు, ఎరువుల దుకాణ దారులు పాల్గొన్నారు.

## పట్టణ టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షునిగా జాబీర్ హుస్సేన్ బేగ్



మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్‌ను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నియమించారు. ఈ సందర్భంగా జాబిర్ హుస్సేన్ బేగ్ మాట్లాడు తూ తనపై నమ్మకంతో తనకు కల్పించిన ఈ బాధ్యతను పార్టీ అభివృద్ధికి క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని తెలియపరిచారు. తనకు ఈ అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీ య అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, కందుల రామిరెడ్డికు, పట్టణ అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీం, తెలుగుదేశం పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పట్టణ మైనారిటీ సెల్ వివ రాలు ఉపాధ్యక్షులుగా చిన్న కాసింసాహెబ్, షేక్ ఖాసిం వలి జనరల్ సెక్రటరీగా షేక్ ఖాసిం సాహెబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అబ్దుల్ కరీం బాషా, షేక్ షఫీ, షేక్ నాగుర్ వలి, సెక్రటరీలుగా షేక్ దీనావలి, సయ్యద్ మౌలాలి, షేక్ మస్తాన్ వలీలను నియమించారు.

## హెచ్‌ఐవి నియంత్రణ, మత్తు పదార్థాలపై అవగాహన




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో సెయింట్ పాల్ హై స్కూల్ రైల్ వే కాలనీలో హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్టు వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు సమగ్ర ఐ ఈ సి ప్రచార రథం 2025 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో హెచ్.ఐ.వి ఏమీ? అది ఎలా వ్యాప్తి చెందుతుంది. ఎలా వ్యాప్తి చెందదు.హెచ్.ఐ.వి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.అనే విషయాలపై అవగాహన కల్పించడం జరిగినది. క్షయవ్యాధి, సుఖవ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగినది, కండోమ్ ఉపయోగం గురించి, హెచ్‌ఐవి/ఎయిడ్స్ ఆక్ట్ 2017 గురించి తెలియ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం తిమొత్తి ప్రసాద్, టీచర్లు కె.శ్రీనివాస రెడ్డి, పద్మావతి, జి.రంజిత్ కుమార్, హెచ్.ఓ.సి సిబ్బంది, ఓఆర్‌డబ్లు భవాని, రిబ్కా, సునీత, 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా వాడకంపై రైతులకు అవగాహన

కొండేపి, మేజర్‌న్యూస్: సమగ్ర ఎరువుల యాజమాన్యం యూరియా వాడకం తగ్గించుట మీద అవగాహన కార్యక్రమం గురువారం నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీలర్స్‌తో ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువులు సప్లయ్ చేయాలని, అధిక ధరలకు అమ్మకూడదని తెలియపరిచారు. పిఎసిఎస్, కొండపి, చోడవరం వాళ్ళు వారం లోపు రైతులకు కావలసిన ఎరువులు తెప్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఏడిఏ ఈ నిర్మలా కుమారి తహసీల్దారు యస్.శ్రీనివాసరావు, యంపిడిఓ రామాంజనేయులు, వ్యవసాయ అధికారి యం.మాల్యాద్రి, ఏఈఓ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కుదరవల్లి

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా రేపల్లె మండలం బొబ్బలంక గ్రామానికి చెందిన కుదర వల్లి వెంకటేశ్వరరావు ఎంపికయ్యారు ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కుదరవల్లి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇలాంటి ఉత్తమమైన పదవిని అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ మంత్రి నారా లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రెవి న్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## జగన్‌ను కలిసిన యార్లగడ్డ



రేపల్లె, మేజర్ న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మంగళగిరి తాడేపల్లి నియో జకవర్గాల పరిశీలకు లు యార్లగడ్డ మదన్ మోహన్ బుధవారం కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మదన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంతటి ఉన్నతమైన పదవిని అందించిన జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజక వర్గాలలో అందరితో కలిసి రానున్న 2029 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసే వరకు కష్టపడి పని చేస్తానని రెండు నియోజకవర్గాలు వైసీపీ విజయం కోసం తన వంతు తను కృషి చేస్తానని తెలిపారు.

## వైఎస్సార్‌సిపి సంయుక్త కార్యదర్శిగా బాలాజీ



రేపల్లె, మేజర్ న్యూస్: వైయస్సార్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా చిమటా బాలాజీ ని పార్టీ అధిష్టానం నియమించింది ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇలాంటి ఉన్నతమైన పదవిని అందించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాపట్ల జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు మెరుగు నాగార్జున నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గణేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

**మండల ప్రత్యేక అధికారి అర్జున్ నాయక్**



పొదిలి, మేజర్‌న్యూస్: యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే దుకాణ దారులపై చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి, అర్జున్ నాయక్ అన్నారు. ఎరువుల వాడకంపై ఔట్రీచ్ ప్రోగ్రాం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అర్జున్ నాయక్ మాట్లా డుతూ యూరియా గురించి రైతుల ఆందోళన చెందవద్దని, అదే విధంగా కృత్రిమ కొరత ఎక్కడా కూడా కల్పించవద్దని, యూరియా వాడకాన్ని రైతులు తగ్గించాలని దానివల్ల ఆరోగ్య పరమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇమాంస మాట్లాడుతూ ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశాల మేరకు యూరియా మీద ఎలాంటి అపోహలు వద్దని కావాల్సినంత యూరియా అందుబాటులో ఉంచామని, అన్ని గ్రామాల రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్నటువంటి యూరియా ను రైతులందరూ వినియోగించుకోవాలన్నారు. కృత్రిమంగా కొరతగాని సృష్టించినట్లయితే వాళ్ల మీద అధికారికంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండల తాసిల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ యూరియా వాడకంపై ఔట్రీచ్ కార్యక్రమాన్ని మండల స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో రైతు సోదరులందరూ అవసరం మేరకే యూరియాను వినియోగించాలని, కృత్రిమం గా నిల్వ చేసి వాడుకోవడం అంత అవసరం కూడా లేదని అవసరం మేరకే రైతులు వినియోగించు కోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్, మాదాలవారిపాలెం చైర్మన్ ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ కొండలు గారు, మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసులు రైతులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లపై సమగ్ర విచారణ జరపాలి

**జేసికి డివైఎఫ్ఐ బృందం వినతి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జీ. గోపాలకృష్ణకి అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లాకార్యదర్శి కెవిఫ్.బాబు మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన డిఎస్సీలో ఈడబ్ల్యుఎస్ కోటాలో ఎంపికైన అభ్యర్థులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరపాలని అన్నారు. జేసిని కలిసిన వారిలో డివైఎఫ్ఐ నాయకులు పి. నరేంద్ర, పి. రాంబాబు, జి. శ్రీనివాసులు, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనులకు అంతరాయం కలిగించిన గాలివాన

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో బుధవారం కురిసిన గాలివానకు వ్యవసాయ పనులకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతోరైతులు రైతు కూలీలు వరి నాట్లు వేసుకునే సమయంలో ఈ గాలి .వాన ఒకేసారి రావడంతో వేసుకోవాల్సిన వరి నాట్లు ఆగిపోయాయి. దీంతో రైతులు నష్టపోయారు నిత్యం కూలి చేసుకొని జీవనం సాగించేరైతు కూలీలకు అంతరాయం కలిగి వర్షంలోనే ఇంటి దారి పట్టారు. అందులో వేసుకోవాల్సిన వరినాట్లు ఆగిపోవడంతో ముందుగా దుక్కిలో వేసుకున్న పోషక విలువలు కలిగిన ఎరువులు నీటిపాలై రైతులు కూడా కొంతమేర నష్టపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులకు రైతు కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని మండల రైతులు రైతు కూలీలు జిల్లా అధికారులకు పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్‌ను ప్రారంభించిన డిపో మేనేజర్ శంకర్రావు

పొదిలి, మేజర్‌న్యూస్:దర్శి – పొదిలి మార్గంలోని కొత్త రెడ్డిపాలెం, లక్ష్మీ నగర్ ల వద్ద నూతనంగా రిక్వెస్ట్ స్టాప్ ను పొదిలి ఆర్టీసీ డిఎం శంకర్రావు, హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్‌లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు ఈస్టాఫ్ ఎంతగానో ఉపయోగ పడుతుంద న్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆదిరెడ్డి, సుధాకర్‌రావు, సాంబయ్య ,రమణయ్య తదితరులు పాల్గొన్నారు.





## అక్షర ఆంధ్రపై శిక్షణ కార్యక్రమం

పొదిలి, మేజర్‌న్యూస్: వెలుగు కార్యాలయం లో అక్షరఆంధ్రపై శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. బుధవారం వెలుగు ఆఫీస్ నందు ఉల్లాస్(అక్షర ఆంధ్ర) పైన వివో ఏలకు మరియు వాలంటరీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఏపిడి లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ మహిళల్లో ఎవరైతే చదువు లేని వారూ ఉన్నారో వారందరికీ రాత్రిపూట స్కూల్ పెట్టి చదువు చెప్పించాలని తెలిపారు.ఎంపిడివో శోభన్ బాబు మాట్లాడుతూ ప్రతి గ్రామం నందు పదిమంది కలిపి ఒక వాలంటీర్ టీచర్ ని ఏర్పాటు చేసి ఆ పదిమందికి స్కూల్ నడిపించాలని రాత్రి ఒక గంట స్కూలు పెట్టి వారి నా అక్షరాలుగా చేయాలని పిలవడం జరిగింది. అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమం మొత్తం ఎడ్యుకేషన్ డిపార్మెంట్ నుంచి మానిటరింగ్ చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది, ఏజీఎం శ్రీనిధి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీనిధిలో కొత్తగా లోన్లు కూడా ఇవ్వడం జరుగు తుందని తెలపడం జరిగింది. ఏపిఎం కె గోపాల కృష్ణ, ఎల్సీ నాగభూషణం శ్రీనిధి మేనేజర్ సులోచన, సీసీలు, మండల సమైక్య అధ్యక్షురాలు మెహరున్నిషా,ఓబి మెంబర్స్ పాల్గొనడం జరిగింది. అనంతరం అక్షరాంధ్ర బుక్స్ పంపిణీ చేశారు.


## టైలర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణ టైలర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక మార్కాపురం క్లాత్ మర్చంట్ అసోసియేషన్ హాలు నందు టైలర్స్ యూనియన్ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో సీనియర్ యూనియన్ నాయ కులు నగలపాటి సుబ్బయ్య నాగిరెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. కమిటీ గౌరవ అధ్యక్షులుగా పీవీ కృష్ణారావు, అధ్యక్షులుగా వడ్డేపల్లి రాము, ప్రధానకార్యదర్శిగా సిహెచ్ శ్రీను, ఉపాధ్యక్షులుగా ఎస్కే వలి సహాయ కార్యదర్శిగా మొహిద్దీన్, ట్రెజరర్ కంచర్ల ధనుష్‌ను ఎన్నుకు న్నారు. కార్యవర్గ సభ్యులుగా పి.మోహన్, పి.శివ, పాలూరి కాశి, మాదాల కుమార్, ఎస్‌కే జంషీర్ తదితరులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా టైలర్స్ ఎవరైనా ఆపదలో ఉంటే వారిని ఆదుకో వడం జరుగుతుందని టైలర్ చనిపోయిన ఎడల మట్టి ఖర్చులకి రూ.5వేలు ఇవ్వడం జరుగు తుందని మార్కాపురం పట్టణ టైలర్ యూనియన్‌కి సొంత భవనం ఉందని ఆ భవనాన్ని ప్రజల సౌక ర్యార్థం సచివాలయానికి ఇవ్వడం జరిగిందని అధ్య క్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని టైలర్స్ అందరు పాల్గొని జయప్రదం చేశారు.

## కెనరా బ్యాంకులో వ్యవసాయ క్లస్టర్ క్యాంప్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: గ్రామంలోని కెనరా బ్యాంక్ నందు వ్యవసాయ క్లస్టర్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని సీనియర్ మేనేజర్ విక్రమ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలంటే వ్యవసాయం వెన్నెముకగా ఉందని తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని గుర్తించి బ్యాంకు ద్వారా వ్యవసాయరుణానికి వివిధ రకాలుగా రుణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ ఆహార తయారీ కోసం పీఎం ఎఫ్ ఎంఈ, పీఎంఈజీపి, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ వంటి పథకాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మార్కెటింగ్ మేనేజర్ ప్రశాంత్, ఫీల్డ్ ఆఫీసర్ జెప్సీ, వెలుగు సిబ్బంది, స్వయం సహాయక బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నాగేంద్రను సన్మానించిన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత నాయకుడు నీలం నాగేంద్రరావు దళిత ఆపద్బంధు అని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ అన్నారు. బుధవారం గుంటూరు పట్టణంలోని సిపిఎం కార్యాలయం జాషువా విజ్ఞాన కేంద్రంలో పల్లె వీరుడు కొమ్మెర్ల అనిల్ కుమార్ సంస్మరణ సభ జరిగింది. 40 సంవత్సరాల క్రితం చుండూరు దీక్షా శిబిరం వద్ద పోలీసులు కాల్చి చంపిన అనిల్ కుమార్ స్మృత్యర్థం దళితుల కోసం జీవితాలను అంకితం చేసిన ప్రముఖులను సన్మానించారు. ఈ క్రమంలో భాగంగా నీలం నాగేంద్ర రావును కొరివి వినయ్ కుమార్ ఘనంగా సత్కరించారు. అనంతరం తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నీలం నాగేంద్రరావు సన్మానించారు. పల్లె వీరుడు అనిల్ కుమార్ ప్రశంసా పత్రం అవార్డు ఇచ్చినందుకు నాగేంద్ర కార్యక్రమనిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జే విద్యాసాగర్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి, బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోటికలపూడి జయరాం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా మన్నం సురేష్‌బాబు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: బిజెపి కొనకనమిట్ల మండలఅధ్యక్షులుగా సిద్దవరానికి చెందిన మన్నం సురేష్‌బాబు నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సురేష్ బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి ఇచ్చినందుకు మండల నాయకులు సభ్యులు సహకారంతో పార్టీ ప్రతిష్ఠతకు కృషి చేస్తానన్నారు. పార్టీజిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావుకు, జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జిల్లా ప్రధాన కార్యదర్శులు, మాకినేని అమర సింహం, తంగిరాల అశోక్ రెడ్డి, జె వి నారాయణ, మండల బిజెపి ఇన్చార్జి శాసనాలు సరోజిని, జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మండల మాజీ బిజెపి అధ్యక్షులు కిలారి శ్రీనివాసరావు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సిఇఓ



చీమకుర్తి,మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాల యాన్ని బుధవారం జిల్లా పరిషత్ గౌరవ సీఈఓ చిరంజీవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రికార్డు రూము పరిశీలించి ఫైల్స్ సర్దుబాటు విషయంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లో పరిపాలన అధికారి వజ్జా శ్రీనివాసరావు, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ONGOLE MUNICIPAL CORPORATION**

Roc.No. 2379/E2/2025 Date : 10.09.2025

Sealed Quotations are invited from the interested consultants for "Preparation of Designs, Estimates & Visualisation of Streetscaping for Development of Guntur Road as model Road in ongole Municipal Corporation". Last Date for receipt of Quotation in prescribed format in O/o Commissioner, Ongole Municipal Corporation on or before 15.09.2025 @ 4.00 P.M. by paying Rs. 10,000/- in Municipal Challana/D.D in any Nationalised Bank drawn in favour of Commissioner, ongole Municipal Corporation. All rights are reserved to Commissioner to cancel of reject Quotation without assigning any reason thereof. For further details, Contact Mobile No. : 98499 06601

Executive Engineer,
Ongole Municipal Corporation.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

**- జిల్లా కలెక్టర్ వెంకటమురళి**

బాపట్ల, మేజర్‌న్యూస్: రెడ్ క్రాస్ సంస్థ వార్షిక సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జరిగింది. కార్యక్రమానికి బాపట్ల ఎమ్మెల్యే బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ హాజరయ్యారు. బాపట్ల జిల్లాగా ఏర్పడిన నాటి నుంచి జిల్లాలో చేపట్టిన సేవా కార్యక్రమాలపై సంస్థ జిల్లా చైర్మన్ బిఎస్ నారాయణ బట్టు స్పష్టమైన నివేదికలను సమర్పించారు. కమిటీ ఆమోదించిన తదుపరి రెడ్ క్రాస్ సంస్థ ద్వారా విశేష సేవలు అందించిన 18 మంది సభ్యులకు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు, జ్ఞాపకాలను అందించారు. నూతన పాలక మండలి ఎన్నికలు జరగ్గా, 11 మంది పాలకవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. చైర్మన్‌గా బి.ఎస్.నారాయణ బట్టు మరోసారి ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా బి.రామ సుబ్బారావు, కోశాధికారిగా టి.ప్రసాదరెడ్డి ఎన్నిక కాగా మరో తొమ్మిది మంది సభ్యులుగా ఎన్నికైనట్లు కలెక్టర్ ప్రకటించారు.

## అనందబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సోమరౌతు బ్రహ్మాం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: వేమూరు శాసన సభ్యులు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేత సోమరవుతు బ్రహ్మం. బుధవారం గుంటూరు పట్టణంలోని వేమూరు నియోజకవర్గం శాసన సభ్యుడు మాజీ మంత్రి వర్యులు అనంద్ బాబు గారిని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన వేమూరు నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకుడు సోమరౌతు బ్రహ్మాం ఆయనను ఘనంగా సత్కరించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తేలియజేశారు. 59 సంవత్సరాలు పూర్తి చేసుకుని నేడు షష్టి పూర్తి చేసుకుంటున్న గౌరవం శాసనసభ్యులు నక్కా అనంద్ బాబు ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని వారి శేష జీవితం సుఖంగాను,ఆనందకరంగా వుండాలని ఈ సందర్భంగా సోమరౌతు బ్రహ్మాం అన్నారు. వేమూరు నియోజకవర్గాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధికి నడుం బిగించిన గోప్ప దార్శనికుడు ఆనంద్ బాబుఅని బ్రహ్మాం అన్నారు.



## అభివృద్ధి పనులను పరిష్కరించిన మహేంద్రనాథ్

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల వాడరేవు రామాపురం బీచ్ నందు పర్యాటకులకు కోసం నూతనంగా నిర్మిస్తున్న పబ్లిక్ టాయిలెట్ వెయిటింగ్ హాల్స్ నిర్మాణ పనులను చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ పర్యవేక్షించారు. సందర్భంగా పనులు త్వరగా పూర్తిచేసి పర్యాటకులకు అందుబాటులో తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వివిధ అధికారులు టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.








# ఘనంగా ఎమ్మెల్యే ఆనందబాబు పుట్టినరోజు వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మాజీ మంత్రివర్యులు, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు జన్మదిన వేడుకలు బుధవారం గుంటూరు నగరంలో ఆయన క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. కుటుంబ సభ్యుల సమక్షంలో ఎమ్మెల్యే ఆనందబాబు కేక్ కటింగ్ చేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వచ్చిన తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శాసనసభ్యులు ఆనంద బాబు గారికి పుష్పగుచ్చాలు అందజేసి,శాలువాలు ధరింపజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం నిండా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. జన్మదిన వేడుకలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ నక్కా ఆనంద బాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండలం నుండి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు,మండల మాజీ వైస్ ఎంపీపీ ఎడ్ల జయశీలరావు,డొక్కు శ్రీనివాసరావు,డొక్కు చిన్న శ్రీనివాసరావు, ఖమ్మం సుధీర్,కుంచె వెంకటేశ్వరరావు, ఇర్ఫాన్ బేగ్, భట్టిప్రోలు వ్యవసాయ బ్యాంకు డైరెక్టర్ కొలుసు శేషగిరి,కొలుసు పోతురాజు,వాకా ఆనంద శేషుబాబు, మాచర్ల నాగరాజు,దీపాల శివప్రసాద్, వేణుగోపాల్,పులిమి డోలా శివకుమార్,అత్తులూరి బాలకృష్ణ, కూరేటి బాలాజీ,లంక మురళి,శంషుద్దీన్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సూపర్ 6 - సూపర్ హిట్ విజయోత్సవ సంబరాలు




కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ లో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచనల మేరకు తెలుగు మహిళలు సూపర్ సిక్స్ విజయవంతం పై సంబరాలు నిర్వహించారు. ప్రత్యేక ఆకర్షణగా బాబు సూపర్ సిక్స్ – సూపర్ హిట్ లోగో వేసి వివిధ రకాల రంగులతో అందంగా తీర్చిదిద్దారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం, స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల ఫ్ల కార్డులు చేతబట్టి సంబరాలు చేశారు. ఈ సంధర్భంగా పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మహిళలకు సంబంధించిన ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి తెలుగు మహిళలకు అన్నగా, తండ్రిగా నిలిచాడని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లగల నాయకుడు చంద్రబాబు మాత్రమే అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినూత్న ఆలోచనలతో రూపుదిద్దుకున్న సూపర్ 6 పథకాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, టీడీపి నాయకులు అంజి, నాగ, తెలుగు మహిళలు కరణం అరుణ, షేక్ వాజిదా, తులసి, పార్వతి, దొరసాని తదితరులు పాల్గొన్నారు.





## బాలాజీకి టిడిపి నేతలు జన్మదిన శుభాకాంక్షలు

దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీకి దర్శి టిడిపి నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ పున్నమిగాట్‌లోని హరిత రిసార్ట్స్‌లో బాలాజీని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దర్శి మునిసిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య,దర్శి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకులు భాశం పిచ్చయ్య, అంబటి గోవిందరెడ్డి, మారం శ్రీనివాసరెడ్డి తదితరులు బాలాజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

### బాలాజీకి ఎల్లయ్య జన్మదిన శుభాకాంక్షలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్, ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూక స్వామి బాలాజీకి మండల బీసీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నూకసాని బాలాజీ ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ అధికారం, పదవులు శాశ్వతం కాదు ప్రజాసమస్యలపై స్పందించే హృదయం కావాలి ప్రజా సేవే పరమావధిగా నిరంతర ప్రజాసేవకుడిగా ప్రజల మన్ననలను పొందుతూ ప్రజా బంధువుగా వెలుగొందుతూన్న బాలాజీకి జన్మదిన శుభాకాం క్షలు దర్శి రజక టిడిపి నియోజకవర్గ కన్వీనర్ పూరి మెట్ల ఎల్లయ్యశుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా విజయవాడ భవానీపురంలోని హరిత బెరంపార్కులో ఏర్పాటు చేసిన వేడుకలకు పురి మెట్ల యల్లయ్య హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎమ్మెల్యేను కలిసిన వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ అంజమ్మ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరే షన్ డైరెక్టర్‌గా నియమితులైన మల్లెం అంజమ్మ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. వడ్డెర సంక్షేమానికి కృషి చేయాలని నూతన డైరెక్టర్ అంజమ్మను ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సమైక్య వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు శివయ్య, బాపట్ల జిల్లా అధ్యక్షులు వల్లెపు వేణుబాబు, బాపట్ల నియోజకవర్గం అధ్యక్షులు బండారు వెంకటేశ్వర్లు, చీరాల స్టేట్ యువ నాయకుడు మల్లెం శివ గణేష్ బాబు, చీరాల నియోజక వర్గం అధ్యక్షులు చల్ల శ్రీనివాసరావు, దేవల వెంకయ్య తన్నీరు ఏడుకొండలు, బత్తుల ఏసుబాబు, శ్రీహరి అన్నమయ్య,శ్రీనివాసరావు, తదితర వడ్డెర నాయకులు పాల్గొన్నారు.



## లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పురపాలక సంఘంలోని మెప్మా విభాగం కార్యాలయంలో నూతనంగా నియమితులైన బాపట్ల జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.ఆనంద్ సత్యపాల్ బుధవారం మెప్మా స్టాఫ్ తో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాదుల పెంపుదల వాటిని పర్యవేక్షిస్తూ 220 మంది ఎంపిక చేయబడిన లబ్దిదారులకు రుణాలు ఇప్పించి వారితో కొత్త యూనిట్లు ఏర్పాటు చేయించి వారికి సుస్థిరమైన జీవనోపాదులు పెంపొందించాలన్నారు. అదేవిధంగా డిజిటల్ సేవలను ప్రజలకు దగ్గర చేయుటకు డిజి లక్ష్మీల ద్వారా స్థానిక ప్రాంతాలలో కియోస్కి సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఎంఎం డిసిహేచ్ కొండయ్య, సిఓలు రత్నకుమారి, సుబ్బారావు, శేషారత్నం, సతీష్, డిఇఓ అనిల్ కుమార్, ఆర్‌పి విజయలక్ష్మి పాల్గొన్నారు.





# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## రైతు బజార్లను సందర్శించిన జేసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ సూచించారు. బుధవారం నగరంలోని రైతు బజార్లను జేసి సందర్శించారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం క్రింద రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు సరఫరా చేయబడుతున్న కర్నూలు ఉల్లిపాయాల నాణ్యతను పరిశీలించారు. అలానే రైతులను, వినియోగదారులను కూరగాయల ధరలను అడిగి తెలుసుకున్నారు.ప్లాస్టిక్ కవర్లను నిషేధించుటకు అవసరమగు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు.రైతు బజార్ల పరిసరాలు, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. టి.పవన్‌కుమార్, డిఈఈ, రైతుబజార్ల ఎస్టేట్‌అధికారులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి కోసం కృషి చేసిన రాధాకృష్ణన్‌కు తగిన గుర్తింపు

**రాధాకృష్ణన్ ఎన్నిక దక్షిణాది రాష్ట్రాలకు గర్వకారణం - ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు అభినందనలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మి**




దర్శి, మేజర్‌న్యూస్: దేశ ఉపరాష్ట్రపతి పదవికి సీ.పీ. రాధాకృష్ణన్ ఎన్నికైన సందర్భంగా దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రాజకీయ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన రాధాకృష్ణన్ ప్రజల సమస్యల పట్ల ఎప్పుడూ కట్టుబడి పని చేశారని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతూ, దేశ అభివృద్ధి కోసం కృషి చేసిన ఆయనకు ఈ పదవి తగిన గుర్తింపు అని డాక్టర్ లక్ష్మీ అన్నారు. ఉపరాష్ట్రపతిగా ఆయన ఎన్నిక దేశానికి గౌరవకరమైన విషయం. ఈ కీలక స్థానంలో ఆయన మరింత ప్రతిష్ఠాత్మకంగా, న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణలో నిలిచిపోతారని, ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో దేశం ముందుకు సాగుతున్న ఈ స్వర్ణయుగంలో, ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ సేవలు మరింత బలాన్ని చేకూరుస్తాయని గొట్టిపాటి లక్ష్మీ ఆశాభావం వ్యక్తం చేశారు. రాధాకృష్ణన్ ఎన్నిక దక్షిణాది రాష్ట్రాల గర్వకారణం. ఈ ఎన్నికతో తెలుగు ప్రజలతో పాటు దక్షిణ భారతీయుల స్వరం మరింతబలంగా ప్రతిధ్వనిస్తుందని డాక్టర్ లక్ష్మీ అన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన అద్దంకి, బాపట్ల డ్వామా ఎపిడిలు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇటీవల బాధ్యతలు చేపట్టిన డ్వామా సహాయ పథక సంచాలకులు బి. శింగయ్య, శివనారాయణలు జిల్లా కలెక్టర్ వెంకట మురళిని మర్యాదపూర్వకంగా కలిశారు. బి శింగయ్య గతంలో యంపీడీఒ అద్దంకిగా పని చేస్తూ డివిజనల్ డెవలప్ మెంట్ అధికారిగా ప్రమోషన్ పై డ్వామా ఎపిడిగా, అదేవిధంగా చీరాల యంపీడీఒగా పని చేస్తున్న శివనారాయణ ప్రమోషన్ పై బాపట్ల ఎపిడి గానూ విధులలో చేరారు. వీధుల పట్ల బాధ్యతతో నడుచుకొని మంచి పేరు తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు.



## జిల్లా సమాచార శాఖ ఏడిగా పి.వెంకటరమణ

బాపట్ల, మేజర్‌న్యూస్: అనంతపురం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ నందు డిపిఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్న పి.వెంకట్రమణకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పించి బాపట్ల జిల్లాకు నియమిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్ను శుక్ల ఉత్తర్వులు జారీచేయడం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం ఉదయం బాపట్ల జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పి.వెంకట్రమణ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకట మురళిని మర్యాద పూర్వకంగా కలసి బొకె అందజేశారు. బాధ్యతలు చేపట్టిన నూతన సమాచార శాఖ ఏడి వెంకట్రమణకు పలువురు ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## పేస్‌లో ప్రపంచ ఆత్మహత్య నిరోధక దినోత్సవంపై సదస్సు



టంగుటూరు, మేజర్‌న్యూస్: పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ ఆత్మహత్య నిరోధక దినోత్సవం మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక రిమ్స్ హాస్పిటల్ నుండి ప్రముఖ సైక్రియాటిస్టు డాక్టర్ జ.చంద్రశేఖర్ వారి బృంద సభ్యులు ఏడుకొండలు, అనిల్‌లు పాల్గొన్నారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి సంవత్సరం 8లక్షల మందికిపైగా సూసైడ్ చేసుకుంటారని దీనికి కారణం లోన్లీ నెస్, డిస్క్రిమినేషన్ రిలేషన్షిప్ బ్రేకప్, ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్, దీర్ఘకాలిక నొప్పులు లేదా ఆరోగ్య సమస్యలు ఫెయిల్యూర్స్, డ్రగ్ ఇలాంటి విషయాలు అనేకం కారణం అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 200 మందికి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివికే మూర్తి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, ఏవో ఎం. రాంబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కళాశాల ఈగల్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. బ్రహ్మం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

## డిప్యూటీ సీఎం పర్యటనను విజయవంతం చేయాలి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: జాతీయ అటవీ శాఖ అమరవీరుల దినోత్సవాన్ని పురస్క రించుకొని గురువారం బాపట్ల జిల్లాకు విచేయుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణ అటవీశాఖ, సైన్స్, టెక్నాలజీ శాఖ మంత్రి కె.పవన్ కళ్యాణ్ పర్యటన ఏర్పాటలను బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పరిశీలించారు. జిల్లాకు తొలిసారిగా డిప్యూటీ సీఎం కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు.

## పేదవారికి అందుబాటులో వైద్యం ఉండాలి : ఎంపిడివో

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు బుధవారం తనిఖీ నిర్వహించిన హనుమంతునిపాడును మండల పరిషత్ అభివృద్ధి అధికారి మంచి కంటి రంగ సుబ్బరాయుడు, మండల రెవెన్యూ అధికారి ఎస్‌కె నాగుల మీరా కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్‌గా ఇన్స్పెక్షన్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా రోగులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. మందుల సౌకర్యం గురించి రోగులతో మాట్లాడుట జరిగింది. అనంతరం రికార్డులు పరిశీలించారు మండలంలో ప్రతి పేదవాడికి వైద్యం అందే విధంగా ఉండాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దార్ల అనుసందీప్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి సిబ్బంది కృషితో స్త్రీశక్తి పథకం విజయవంతం





**ప్రజా రవాణాశాఖ కమిషనర్, ఏపిఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు**

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని పొందుతున్నారని పథకం విజయవంతానికి ఆర్టీసీ సిబ్బంది కృషి చేస్తున్నారని ప్రజా రవాణా శాఖ కమిషనర్, ఏపీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు తెలిపారు. కనిగిరి ఆర్టీసీ డిపోను బుధవారం ఆయన ఆర్ టి సి నెల్లూరు జోన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ముందుగా గ్యారేజ్ ఆవరణలో మొక్కలు నాటారు. డిపోలోని సమస్యలపై ఆరా తీసి సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకంలో ప్రస్తుతం 70 శాతం మంది మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను అందుకునేలా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కనిగిరి డిపో మేనేజర్, సిబ్బంది పని తీరును ప్రశంసించారు. సిబ్బందికి పెన్షను సైతం పెంచామని తెలిపారు. రెవిన్యూను పెంచాలని సిబ్బందికి సూచించారు.రెవిన్యూ పెంచడం ద్వారా డిపో అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని తద్వారా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించవచ్చని అన్నారు.ముఖ్యమంత్రి ఆర్టీసీలో ప్రమోషన్‌లకు ఆమోదం తెలిపినందున త్వరలో ప్రమోషన్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్యారేజ్‌లో సీసీ రోడ్డుకు ఆమోదం తెలిపారు. జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ డిపోలను అభివృద్ధి చేస్తూ ప్రయాణికులకు మంచి సౌకర్యాలు అందించడంలో కూటమి ప్రభుత్వం ముందుందని అన్నారు.కనిగిరి డిపో అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గతంలో కన్నా కనిగిరి డిపో పరిశుభ్రత ప్రయాణికుల సౌకర్యాలు బాగున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఏపీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పెట్రోల్ బంకును పరిశీలించారు.ఈ డి ఆపరేషన్స్ అప్పలరాజు, ఈడి జోన్ నాగేంద్ర ప్రసాద్, డిపిటిఓ సత్యనారాయణ, జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి, డిప్యూటీ సిటిఎం రవికాంత్, డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం, ఉద్యోగులు,ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక కౌలుకు పొలం లీజుకు తీసుకోరాదు



టంగుటూరు, మేజర్‌న్యూస్: అధిక కౌలుకి పొలం, బార్ని లీజుకు తీసుకోరాదని పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్, వైస్ చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య అన్నారు. బుధవారం టంగుటూరు పొగాకు బోర్డును సందర్శించి పొగాకు వేలం ప్రక్రియను పరిశీలించారు. రైతులతో 2025-26 పంట కాలానికి పొగాకు పంట నియంత్రణ మీద నిర్వహించిన అవగాహన సదస్సులో రైతులతో దేశీయంగా, విదేశాలలో ఎఫ్‌సివి పొగాకుకు గల గిరాకీని, నిల్వలను దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 పంట కాలానికి 142 మిలియన్ కేజీల ఉత్పత్తికి అనుమతించడమైనదని తెలిపారు. దక్షిణ ప్రాంత నల్ల రేగడి నేలలు (ఎస్బిఎస్) బారన్ ఒక్కింటికి 3565 కేజీల పంట సాగు కు అనుమతించారని తెలిపారు. అలాగే వివిధ దేశాలలో 2025-26 పంట కాలానికి పండించిన పొగాకు ఉత్పత్తి గణాంకాలను వివరించి, రైతులు రాబోయే పంట కాలానికి రైతులు తమకు కేటాయించిన మేరకే పొగాకు సాగు చేపట్టాలని తెలిపారు. అధిక ధరలతో భూమి, బారనులు కౌలుకు తీసుకొని పొగాకు సాగు చేయరాదని తెలిపారు. అలాగే కొత్తగా అనధికారికంగా బ్యారన్‌లు నిర్మించవద్దని తెలియచేశారు. వాణిజ్య సరళిలో ఎఫ్‌సివి పొగాకు నారుమడి సాగు చేసే రైతులందరూ తప్పనిసరిగా వారి పరిధిలోని పొగాకు బోర్డు కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు, పొగాకు రైతు సంఘం నాయకులు పోతుల నరసింహరావు, పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మండలం ముందంజలో నిలవాలి

### - మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో అన్ని శాఖల పరిధిలో అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని మండల స్పెషల్ ఆఫీసర్ పి.శ్రీహరి కోరారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ఎంపీడీవో డి.ఎస్.వి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యంగా అన్ని సర్వేల్లో ప్రోగ్రెస్ పెరగాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి వెల్లడించారు. గ్రామాల్లో సోక్ ఫిట్స్ నిర్మాణాలపై ప్రత్యేక చర్యలు గైకొనాలన్నారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీరు, శానిటేషన్‌పై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే వేసవి సీజన్‌లో భాగంగా ప్రజలను వ్యాధుల నుండి విముక్తి కలిగించేందుకు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ బుడంగుంట విజయ, పంచాయతీరాజ్ శాఖ ఏఈ వీరాంజనేయులు, ఆర్డబ్ల్యూఎస్.జె.ఇ. మధుసూదన్ రావు, హౌసింగ్ ఏఈ మణి ప్రసాద్, సి.హెచ్.ఓ మాధవరావు, ఏపిఓ వాసంతి, పంచాయతీల కార్యదర్శిలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవావాహాలు అరికట్టుటలో అందరూ భాగస్వామ్యం కావాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల లోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో బుధవారం పిసి అండ్ పియన్ డిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో సభ్యులు పఠాన్ మహమ్మద్‌ఖాన్, ప్రసాద్‌లు హాజయారు. ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు వాటి నిర్మూలనకు, లింగ వివక్షతపై సమాజంలో అవగాహన కల్పించే దానిపై కార్యాచరణ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ ఆధ్వర్యంలో రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించడంలో ఎన్జీవోల భాగస్వామ్యం అవసరమని దానికి సంబంధించిన సమావేశం త్వరలో జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఏరియా వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వఆసుపత్రి సందర్శించిన డిఎల్‌డిఓ శ్రీనివాసరెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా ఆసుపత్రి నందు రికార్డులు తనిఖీచేసి రికార్డులు పరిశీలించి సిబ్బంది వివరాలు హాజరు గురించి ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మహేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డివిఎల్ డిఓ మాట్లాడుతూ ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండి మండల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అదేవిధంగా అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకుని ప్రజలకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వైద్యంకోసం వచ్చేలా చూడాలని వైద్యాధికారికి సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్యకేంద్రంలో డాక్టర్, ఇద్దరు నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రస్తుతం డాక్టర్ ఒకరు, 11మంది సిబ్బంది ఉన్నట్లు సగటున 50మందికి పైగా వివిధ వైద్యపరీక్షల నిమిత్తం వస్తారని డాక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎల్ డిఓ కె.శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రంజిత్, డాక్టర్ మహేష్, సిబ్బంది ఉన్నారు.

## కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో భోజనం ఏర్పాటు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం కాశిరెడ్డి కుంట నందు ప్రతి బుధవారం భోజనం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా దాత వడ్డీ వెంకట్రామిరెడ్డి బిజెపి కొమరోలు అధ్యక్షులు వారి ధర్మపత్ని వడ్డీ పద్మావతి కండక్టర్ అన్నవరం కృష్ణ, అన్నవరం మాధవ స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా పేదల కోసం భోజనం ఏర్పాటు చేశారు. దాతలను కాశినాయన చిత్రపటం శాలువాతో ఘనంగా ఆశ్రమం వారు సన్మానించారు. దాతలకు శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన అన్న వితరణ సేవాశ్రమం తరపున కృతజ్ఞతలు తెలిపారు. దాతలు మాట్లాడుతూ కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో భోజనం ఏర్పాటు చేయడం మాకు అదృష్టంగా ఉందన్నారు అలాగే కాశినాయన నడియాడుతున్న సమయంలో శిథిలావస్థకు చేరుకున్న దేవలాలు అభివృద్ధి చేసి అక్కడ దర్శనార్థం వచ్చే భక్తులకు భోజనం ఏర్పాటు చేసే వారన్నారు కాశినాయన అడుగుజాడల్లో పేదలకు భక్తులకు భోజనం అందించాలనే కోరిక తోటి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం వ్యవస్థాపకులు శివ రంగారెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి, సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు విశ్రాంత లెక్చరర్ వడ్డీ వీరారెడ్డి, పాలుగుల్ల కాశిరెడ్డి, టీ కొట్టు నారాయణమ్మ, కాశినాయన భక్తురాలు నరసమ్మ పంట శివ మల్లారెడ్డి, విశాలాంధ్ర రాచర్ల విలేకరి కాకి అంకయ్య, గంగంపల్లి ఆదినారాయణ రెడ్డి, రెడ్డి మల్లారెడ్డి, ఆర్మీ లింగారెడ్డి, ఆర్టీసీ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రమణమ్మ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ముల్లపాడు చక్రం, బిజెపి మండల ఉపాధ్యక్షులు కోటిరెడ్డి, జయరాం రెడ్డి, దాతల బంధువులు, కాశినాయన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దోస్తి ఫౌండేషన్ సేవలు విస్తృతం : షేక్ మహబూబ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దోస్తి ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో ఆర్. వెంకట్ రెడ్డి ఆర్థిక సహాయంతో భాగ్యనగర్ 4వ లైన్ ఒంగోలులోని బదిరుల పాఠశాలలో 100 మంది విద్యార్థినీ, విద్యార్థులకు స్వీట్స్, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా మహబూబ్ మాట్లాడుతూ ఇలాంటి వారికి సహాయం చెయ్యడం చాలా ఆనందంగా ఉంది. ఈ పాఠశాలో ప్రతి నెల మా ఫౌండేషన్ తరుపున ఇలానే ఫ్రూట్స్, స్వీట్స్ పంచడం జరుగుతుందన్నారు. ఈ లాంటి వృద్ధులకు, దివ్యాంగులకు, పేద విద్యార్థులకు నిరుపేదలకు మేము అండగా ఉంటాం, ఇలాంటి వారికి ఎవరైనా సహాయం చేయదలచిన వారు మా దోస్తీ ఫౌండేషన్‌ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.పద్మజ, మారెళ్ల సుబ్బారావు, మస్తాన్‌రావు, నత్తల శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## యూరియా అవుట్ రీచ్‌పై అవగాహన సదస్సు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - వ్యవసాయ శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెలిగండ్ల మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎరువులు వాడకం తగ్గించడం, అవసరం మేరకు మాత్రమే యూరియా వాడడం, నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని మొదలగు అంశాలపై మండల వ్యవసాయ అధికారి శిల్ప అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి కె.అర్జున్ నాయక్ మాట్లాడుతూ యూరియా మన రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉందని కావలసిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించి తీసుకోవాల అదే విధంగా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని ఇతర పంటలు సాగు చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించారు. ఎం.పి.డి.ఓ షేక్.బాషా మాట్లాడుతూ అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడాలని విచక్షణా రహితంగా ఎరువులు వాడరాదని రైతులకు తెలిపారు. డిసియంయస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి మాత్రమే ఎరువులను వాడాలని, ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా వాడకం పెంచాలని ఎరువులకు పెట్టే తగ్గిస్తూ నిఖర ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, పిఎసియస్ డైరెక్టర్ సలోమాన్, యర్రబోయిన నాగూర్, ఎఇఓ పుల్లయ్య, ఎరువుల దుకాణం డీలర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు టి.సాయి శిరీష, రైతులు పాల్గొన్నారు.

## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ సైబర్ సెక్యూరిటీ విభాగం, ఏఐయంయల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో "సైబర్ సెక్యూరిటీ అవేర్నెస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా సైబర్ క్రైమ్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీకాంత్ ప్రధాన వక్తగా హాజరై మాట్లాడారు. నేటి డిజిటల్ ప్రపంచంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యక్తిగత సమాచారం రహస్యంగా ఉంచుకోవడం, పాస్‌వర్డ్ సెక్యూరిటీ, ఫిషింగ్, మాల్వేర్, హ్యాకింగ్ దాడుల వంటి సైబర్ మోసాలను గుర్తించే విధానాలు మరియు వాటి నుండి రక్షించుకునే మార్గాలను వివరించారు. అదేవిధంగా సైబర్ సెక్యూరిటీ రంగంలో పెరుగుతున్న కెరీర్ అవకాశాలు, అవసరమైన నైపుణ్యాలు, సర్టిఫికేషన్లు, ప్రాజెక్ట్ వర్క్ ప్రాముఖ్యత, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమను తాము సిద్ధం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రామదేవి, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి ప్రొఫెసర్ వి.చక్రధర్, ఏఐయంయల్ విభాగాధిపతి డాక్టర్ కె.మనీదీప్, సమన్వయకర్తగా కే.సుందీప్, ఫ్యాకల్టీ సభ్యుడు జే.కుమార్ రాజా, సహ విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

## కెజిబివికి ఫ్యాన్లు, లైట్లు అందజేసిన ఎస్ఐ వెంకటేశ్వరనాయక్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంకు స్థానిక యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్ 7 ఫ్యాన్లు, 10 ఛార్జింగ్ బల్బులు అందజేశారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ విద్యార్థినులు మంచివాతావరణంలో చదువుకునేందుకు వీలుగా తనవంతు సహకారం అందిస్తానని అందులో భాగంగా విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా మంచి ఫ్యాన్లు అదేవిధంగా కరెంట్ లేనపుడు చదివేందుకు ఛార్జింగ్ బల్బులు సమకూర్చినట్లు విద్యార్థినులు కష్టపడి బాగా చదివి ఉన్నతస్థాయిలో రాణించి కెజిబివికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యాభివృద్ధికి సహకరించినదుకు కెజిబివి తరపున యస్ఐకు ప్రిన్సిపాల్ షేక్ రేష్మ ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెజిబివి సిబ్బంది, యస్.పీరయ్య నాయుడు, విద్యార్థినులు ఉన్నారు.



# నిత్యావసర సరుకులు పంపిణీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని 40 నిరుపేద దివ్యంగుల మరియు ఫి4 కుటుంబాలకు తన సొంత ఖర్చులతో నాణ్యతతో కూడిన నెలకు సరిపడే నిత్యావసర సరుకలను పంపిణి చేసిన ఎన్-మార్ట్ యాజమాని నరహరి శ్రీనివాసరావు సేవాదృక్పథం హర్షించదగ్గ విషయం అని దీనిని స్ఫూర్తిగా తీసుకోని మరింత మంది దాతలు ముందుకు వచ్చి దివ్యంగులకు, పేదలకు సేవ చేయ్యలని మండల ఎపిఎమ్ జి.సుబ్బారావు అన్నారు. బుధవారం మండల వెలుగు డిఆర్డి ఆధ్వర్యంలో ఎపిఎమ్ జి.సుబ్బారావు పర్యవేక్షణలో మండల దివ్యాంగులకు, పీ4 లబ్ధిదారులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మండల తెదేపా అధ్యక్షులు పొద వీరయ్య, మాజీ జడ్పీటీసీ లక్ష్మీ పాల్గొని దాత నరహరి శ్రీనివాసరావు సమాకుర్చిన నిత్యావసర సరుకులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా అధ్యక్షుడు పోద వీరయ్య మాట్లాడుతూ పేదలను ఆదుకునే ఉద్దేశ్యంతో సియం చంద్రబాబు చేపట్టిన పీ4 పేదల జీవితంల్లో గేమ్ ఛేంజర్ అవుతుందని అన్నారు. నిత్యావసర సరుకులు సమకూర్చిన దాత నరహరి శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విశ్రాంతమ్మ, సర్పంచ్ రాయని అత్మరావు, మండల తెదేపా సెక్రటరీ అజాద్, వడ్లముడి వేణు, ముడుగు హనుమంతరావు, సురేష, చిట్టిబాబు, పర్వతరెడ్డి పార్థసారధి, సమాఖ్య అధ్యక్షులు శారదమ్మ, వైస్ సర్పంచ్ చెరుకురి రాఘవయ్య, నరసింహారావు, తుమ్మలపెంట శీను, తుమ్మలపేంట జయ రావు, పల్లప్రోలు లక్ష్మీనారాయణ, యేసు నారాయణ, వెంకటనారాయణ,చాంద్ బాషా, ఖాదర్, సందు శీను, దుర్గ, రామాంజనేయులు, లక్ష్మయ్య, నరసింహ రావు, హరిబాబు పాల్గొన్నారు.



## అండర్ 19 బాక్సింగ్, టేబుల్ టెన్నిస్ జట్టుల ఎంపిక

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా అండర్ 19 బాల బాలికల జిల్లా స్థాయి బాక్సింగ్, టేబుల్ టెన్నిస్ జట్టుల ఎంపిక స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆ పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు రమణయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఈ జట్టులో ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయి అండర్ 19 బాక్సింగ్, టేబుల్ టెన్నిస్ దొడ్డిలో ప్రకాశం జిల్లా నుండి ప్రాథమిక వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అండర్ 19 జాయింట్ సెక్రెటరీ కే.శంకర్రావు, ఎంఈఓ డోల శ్రీనివాసులు ఎంపికైన జట్టును అభినందించారు. వీరికి ప్రోత్సహించిన పిఈటిఎన్‌టి ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా ప్రాతినిథ్యం వహించాలని ఎంఈఓ ఈ సందర్భంగా తెలిపారు.

## ఉన్నత విద్యను అధిరోహించాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్ : బాలికలు ఉన్నత విద్యను నేర్చుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వేమూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు. బుధవారం చావలి అంగన్వాడీ కేంద్రంలో మిషన్ శక్తి సంకల్పం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో అమృతవాణి మాట్లాడుతూ బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు.బాలికలకు నెలసరి పరిశుభ్రత మరియు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు పద్మావతి,పద్మజ, ఆదిశేషమ్మ, పద్మావతి, నాంచారమ్మ, రాజ్యలక్ష్మి తల్లులు బాలికలు పాల్గొన్నారు.

## బాలికలపై లింగ వివక్షత వద్దు



కొల్లూరు మేజర్ న్యూస్ సమాజంలో బాలికల పట్ల వివక్షత కలిగి ఉండరాదని దోనేపూడి, కొల్లూరు సెక్టార్ల ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఫజరున్నిసా,రజిని అన్నారు. బుధవారం జువ్వలపాలెం, క్రాప అంగన వాడి కేంద్రాల్లో మిషన్ శక్తి సంకల్ప భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో సూపర్వైజర్లు మాట్లాడుతూ బాలురు బాలికలను చిన్నతనంనుండే సమానంగా చూడాలన్నారు. మహిళలు బాలికలపై ఉన్న లింగ వివక్షతను పక్షపాత భావాలను తొలగించుకోవాలన్నారు. కిశోరి బాలికలు బలమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. నెలసరి సమయంలో బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. రక్తహీనత రాకుండా బాలికలు బలమైన పోషకాహారాన్ని తీసుకుంటూ వ్యాయామ కార్యక్రమాలను చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందించే ఐరన్ మాత్రలను తీసుకోవాలన్నారు. బాల్యవివాహాలపై బాలికలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు నిర్మల, జ్యోతి, అనురాధ, జలజ, నిర్మల జ్యోతి కుమారి, ఆశా కార్యకర్తలు భారతి, రమాదేవి, తల్లులు, బాలికలు పాల్గొన్నారు.



## టిడిపి పార్టీ నాయకుడు మృతి పట్ల సంతాపం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గుడిపాటి పల్లి పంచాయతీ పార్టీ అధ్యక్షులు ముక్కు వెంకటేశ్వర్లు రెడ్డి తండ్రి నిన్న రాత్రి మరణించటం జరిగింది. విషయం స్థానిక టీడీపీ నాయకులు ద్వారా తెలియడంతో వారి ఇంటికి వెళ్లి వారి తండ్రి పార్ధివ దేహానికి డీసీఎంస్ చైర్మన్ శ్యామల కాశీరెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్య క్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి నాయకులు కీసరి రమణా రెడ్డి, పంచాయతీ నాయ కులు పాల్గొన్నారు. విషయం ఎమ్మెల్యే డా.ఉగ్ర దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెం టనే పార్టీ అధ్యక్షులు ముక్కు వెంకటేశ్వర్లు రెడ్డిని ఫోన్‌లో పరామర్శించటం జరిగింది.



## కృష్ణమోహన్‌కు జనసేన ఆర్థిక సాయం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జయవరం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యులు దాచేపల్లి కృష్ణమోహన్ ప్రమాదశాత్తు మరణించడంతో బుధవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు బాలినేని ప్రణీత్ చేతులు మీదుగా కృష్ణమోహన్ కుటుంబ సభ్యులకు ఐదు లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు కందుకూరి రాంబాబు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, గిద్దలూరు, సంతనూతలపాడు జనసేన ఇన్చార్జులు సాయిబాబా, బాబు, ప్రచార కమిటీ చైర్మన్ బాల నాగేంద్ర, నియోజకవర్గంలోని ఆరు మండలాల జన సేన అధ్యక్షులు, వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.

## బొర్రావారిపాలెంలో రైతులకు యూరియా పంపిణీ



నిజాంపట్నం, మేజర్ న్యూస్: బొర్రావారిపాలెంలో టిడిపి నాయకుడు బొర్రాసాంబశివరావు తన సొంత ఎరువుల షాపు అయిన న్యూ రాఘవ ఫర్టిలైజర్స్ షాపు నుండి 640 యూరియా కట్టలను ప్రభుత్వాన్ని నిర్ణయించిన రేటుకే బుధవారం బొర్రావారిపాలెంలో రైతులకు వ్యవసాయ అధికారి సిహెచ్. విజయ రాజు చేతులమేదగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వ్యవసాయ తరుణంలో యూరియాను షాపు యజమానులు కృత్రిమ కొరత సృష్టించి అధిక రేట్లకు అమ్ముకొని సొమ్ము చేసుకునే ఈ రోజులలో రైతుల కోసం 640 యూరియా కట్టలు రైతులకు ప్రభుత్వ రేటుకే అందించి మానవత్వాన్ని చాటుకున్న బొర్రా సాంబశివరావుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు, బొర్రావారిపాలెం గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొర్రా సురేంద్ర, టిడిపి నాయకులు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈనెల 11 తేదీ గురువారం మండలంలోని కల్లిపాలెం, గరువుపాలెం, గ్రామాలలో రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేయనున్నట్టు మండల వ్యవసాయ అధికారి సిహెచ్ .విజయరాజు తెలియజేశారు.



## ఆర్టీసి డిపోకునిధులు మంజూరు చేయాలి

**- ఎండీకి మున్సిపల్ చైర్మన్ వినతి**

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆదాయం వచ్చే డిపోల్లో అగ్రగామిగా ఉన్న కనిగిరి ఆర్టీసి డిపో అభివృద్ధికి నిధులు కేటాయించాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావుకు వినతి పత్రం అందజేశారు. కనిగిరి ఆర్టీసి డిపోను ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు, నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసి డిపో చాలా పురాతనమైనదని గ్యారేజి ప్రాంగణం అద్వానంగా ఉందని సిమెంట్ కాంక్రీట్‌తో అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. శ్రీశైలం, తిరుపతి వంటి పుణ్య క్షేత్రాలకు బస్సులు ఏర్పాటు చేసి డిపో అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు.



## గండి చెరువుకు మరమ్మతులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద బొమ్మలాపురం గ్రామ సమీపంలో ఉన్నగండి చెరువుకు ఈ మధ్యలో కురిసిన వర్షాలకు గండి చెరువు పూర్తిగా నిండి అలుగు పారడం జరిగినది. అయితే గండి చెరువుకు మధ్యలో చిన్న లీకేజీ ఏర్పడడంతో గండి చెరువులో నీరు వృధాగా పోతుందని నీటి సంఘం అధ్యక్షులు రాయవునేని సుందరయ్య, నీటి సంఘం వైస్ చైర్మన్ అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులు లీకేజీలు ఉన్నచోట ఇసుక బస్తాలు అమర్చడం జరిగింది. ఇరిగేషన్ ఈఈ రాంబాబు, ఏఈ పొందుగుల వెంకట్రామి రెడ్డి పర్యవేక్షణలో చర్యలు చేపట్టడం జరిగింది.

## ఈతకెళ్లి మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉన్న త పాఠశాల పెద్ద దోర్నాల నందు 9వ తరగతి చదువుతున్నటు వంటి పులుకూరి పవన్ కుమార్ అనే విద్యార్థి ఇటీవల సెలవు రోజుల్లో చిన్న గుడిపాడు చెరువులో ఈతకు వెళ్లి దురదృష్టవ శాత్తు మరణించడం జరిగింది. ఈ సంఘటన పట్ల పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు పల్లెకోన ప్రసన్నతాంజలి, సిబ్బంది పులుకూరి పవన్ కుమార్‌కి సంతాపం తెలియజేశారు. పవన్ కుమార్ తండ్రి చాలా కాలం క్రితం మరణిం చారు. పవన్ కుమార్ తల్లికి కంటిచూపు సరిగ్గా లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతోంది పేదరికంలో చాలా అవస్థలు పడుతున్నారు. అందువల్ల వారి కుటుంబానికి తమ వంతు సాయంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెద్దదోర్నాల స్టాఫ్ ఆర్థిక సహాయం చేయుటకు ముందుకు వచ్చారు. అందరూ కలిసి రూ.31వేలు పవన్ కుమార్ తల్లికి బుధవారం అందజేశారు.

## కటకానిపల్లి, రామచంద్ర కోట గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'



పెద్దదోర్నాల, మేజర్ న్యూస్: మండలంలోని కటాకనిపల్లి, రామచంద్ర కోట గ్రామాలలో వ్యవ సాయ శాఖ వారు పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ పాల్గొని రైతులకు యూరియా అవుట్ రీచ్ గురించి, పొగాకు పంటకు బదులుగా ప్రత్యమ్నాయ పంటలు సాగు చేయాలనీ చెప్పడం జరిగింది. అలాగే సాగు చేసిన ప్రతి పంట ఈ పంట డిజిటల్ క్రాప్ సర్వే చేపించికోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ రాజేంద్ర ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా చీరాల కృష్ణమోహన్ బాధ్యతలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల తాహసిల్దారుగా నూతనంగా బాధ్యతల చేపట్టిన చీరాల కృష్ణమోహన్. ఇప్పటివరకు పుల్లల చెరువు తాసిల్దారుగా పనిచేస్తున్న శ్రీనివాసరావు ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. కృష్ణమోహన్ రెగ్యులర్ తాసిల్దారుగా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఒంగోలు నుండి బదిలీపై త్రిపురాంతకం తాసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు.

సూర్య www.suryaa.com PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల





## రోగులకు శ్రద్ధతో వైద్యసేవలందించాలి

### వైద్యసేవల్లో సౌకర్యాలపై కలెక్టర్ ఆరా

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వైద్యులకు సూచించారు. బుధవారం ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగుల రిజిస్ట్రేషన్ రికార్డ్సును, క్యాజువాలిటి రూము, మెడిసన్ స్టోరేజి విభాగాలను, ల్యాబ్ తదితర విభాగాలను సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. గత 15 రోజుల్లో ఎన్ని ఫీవర్ కేసులు నమోదయ్యాయని, నమోదు అయిన ఫీవర్ కేసులలో ఎంతమందికి పరీక్షలు నిర్వహించారనే తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. 9న 10 ఫీవర్ కేసులు రాగా అందులో 8 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని వివరించారు. ప్రతి ఫీవర్ కేసును క్షుణ్ణంగా పరీక్షించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్, వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డిపిఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ లక్ష్మీనారాయణ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుస్మిత, వెంకటేశ్వరరెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## పనుల్లో పురోగతి, నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలి

### పారిశుద్ధ్య కార్మికులు జీతాలు చెల్లించేందుకు చర్యలు

### సింగన్నపాలెంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన కలెక్టర్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఇంకుడు గుంతల పనుల్లో పురోగతి చూపడంతో పాటు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా డ్వామా అధికారులను ఆదేశించారు. బుధవారం ముండ్లమూరు మండలం, సింగన్నపాలెం గ్రామ పంచాయితీలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన ఇంకుడు గుంతలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి సంబంధిత లబ్దిదారులు కందిమళ్ళ రాంబాబు తో మాట్లాడి వివారాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఆరా తీయగా సంబంధిత పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించనందున వారు పారిశుద్ధ్య విధులు నిర్వర్తించడం లేదని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకురాగా, జిల్లా కలెక్టర్ స్పందిస్తూ వెంటనే పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవడంతో పాటు పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, మార్ఖెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, దర్శి నియోజక వర్గ ప్రత్యేక అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్సన్, డిపిఓ వెంకటేశ్వరరావు, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆదాయం కల్పించడమే ప్రభుత్వ ఆశయం



### రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

### తక్కువ పెట్టుబడితో అదుపు అధిక దిగుబడులు దిశగా అడుగులు వేయాలి

### రైతులకు ఎరువుల పంపిణీ విషయంలో అపోహాలు వద్దు

### రైతులకు అవగాహన సమావేశంలో కలెక్టర్ అన్సారియా

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు పంపిణీ చేస్తామని, ఎరువుల పంపిణీ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. బుధవారం ముండ్లమూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో యూరియా సరఫరా, పంపిణీపై రైతులకు అవగాహన కలిగించే ఉద్దేశంతో చేపట్టిన మెగా అవుట్ రీచ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, దాని అనుబంధ రంగాల్లో ప్రతి సంవత్సరం 15 శాతం వృద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంతో ముందుకు పోతుందన్నారు. ఈ తరుణంలో రైతులకు మంచి జరగేలా, పెట్టుబడి తగ్గించి, దిగుబడి పెంచేలా రైతులకు మంచి ఆదాయం రావాలన్న ఉద్దేశ్యంతో ఆర్.ఎస్.కె ద్వారా రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో యూరియా కొరత ఉందని అపోహాతో రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఇంటింటికి తిరిగి రైతులను చైతన్యపరిచే ఔట్రీచ్ కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. 9న జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయిలో ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. 10న మండల స్థాయిలో ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. రైతులు యూరియా పంపిణీకి సంబంధించిన సమాచారంతో పాటు వ్యవసాయ సంబంధిత తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 8331057078 ఫోన్ నంబర్‌ను సంప్రదించవచ్చునని కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త జి రమేష్ తదితరులు ప్రసంగిస్తూ వ్యవసాయ సాగులో చేపట్టాల్సిన సశ్యరక్షణ మెళకువలు, సూచనలను వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజక వర్గ ప్రత్యేక అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్సన్, డిపిఓ వెంకటేశ్వరరావు, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





భారత 15వ ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సిపిరాధాకృష్ణన్‌ను ఢిల్లీలోని మహారాష్ట్ర సదన్ భవనంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### మంత్రి అచ్చెన్నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: దేశంలోనే నీచ రాజకీయ నాయకుడు జగన్ అని రాజకీయం కోసం బాబాయిని చంపి ఆస్తులు కోసం తల్లిని చెల్లిని కోర్టుకు లాగిన నీచ రాజకీయ నాయకుడు దేశంలో జగన్ ఒక్కడేనని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దుయ్యబట్టారు. తండ్రి వయసున్న చంద్రబాబు మీద పదేపదే చావాలి, కాల్చి చంపాలి, బావిలో దూకి చావాలి, వయస్సు అయిపోయింది రేపో మాపో పోతాడు లాంటి సిగ్గులేని వ్యాఖ్యలు మానాలని హితువు పలికారు. రాజకీయం కోసం బాబాయిని చంపి, ఆస్తుల కోసం తల్లిని, చెల్లిని కోర్టులకు లాగిన నీచ రాజకీయ నాయకుడు దేశంలోనే జగన్ ఒక్కడేనని అన్నారు. జగన్ లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో, ప్రజాస్వామ్యంలో స్థానం లేదు, అధికారం నుండి ప్రజలు మట్టుబెట్టినా బుద్ధి రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ అభివృద్ధిలకు ఓర్వలేక ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడన్నారు. జగన్ మొసలి కన్నీరు నమ్మే స్థితిలో రైతులు లేరన్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలలో దేశంలోనే 2వ స్థానంలో ఆంధ్రాను తీసుకెళ్లిన రైతు ద్రోహి జగన్ అని జగన్ ప్రభుత్వ



హయాం కంటే లక్ష టన్నుల ఎక్కువ యూరియా కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. 2022లో కృత్రిమ ఎరువుల కొరత సృష్టించి నల్ల మార్కెట్ నడిపి రైతు భరోసా కేంద్రాలను దోపిడి కేంద్రాలుగా చేసిన దోపిడి దొంగ జగన్ అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బడుగు బలహీన వర్గాల నేత, కింజరాపు అచ్చెన్నాయుడుపై జగన్ చేసిన అనుచిత వ్యాఖలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.


శ్రద్ధాంజలి

భట్టిప్రోలు మరియు చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు అతి తక్కువ ఖరీదుతో వైద్య సేవలు అందించిన....

డా॥ గోగినేని వీర వర ప్రసాద్ గారి

మృతి తీరని లోటు వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ...



డా॥ గోగినేని వీర వర ప్రసాద్ గారు
మరణం : 01-09-2025

తూనుగుంట్ల సాయిబాబా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి

ఆత్మూరి వాలేశ్వరరావు

తమ్మన రమేష్‌బాబు
అధ్యక్షులు, శ్రీ సాయిబాబా మందిర (ఆలయ) కమిటీ, భట్టిప్రోలు.

డా॥ తిరువీధుల ఆంజనేయులు RMP

రామకృష్ణ మెడికల్ & జనరల్ స్టోర్స్
ప్రో॥ ఆత్మూరి ఉదయ వెంకట సుధీర్ కుమార్

బొలిశెట్టి వెంకట్వేరరావు,
ప్రో॥ హార్డ్‌వేర్ షాపు

మానేపల్లి సుబ్బారావు, సత్యసాయి భజన మండలి,
సుధా మెడికల్ & జనరల్ ట్రేడర్స్

ఆలపాటి ఉపేంద్ర, LIC,
పోస్టల్ ఏజెంట్

తూనుగుంట్ల రమేష్
S/O వెంకటేశ్వరరావు

ఆలపాటి సురేంద్ర
శ్రీ లక్ష్మి శ్రావ్య మీల్స్ క్యాటరింగ్

శ్రీ బాలాజీ సైకిల్ స్టోర్స్
ప్రో॥ తూనుగుంట్ల మల్లిఖార్జునరావు

వెంకటేశ్వరరావు కుంచె
డైరెక్టర్ సాగునీటి సంఘం,భట్టిప్రోలు

దొక్కు శ్రీనివాసరావు,
వైస్ ప్రెసిడెంట్,
సాగునీటి వినియోగదారుల సంఘం,భట్టిప్రోలు

- భట్టిప్రోలు గ్రామ ప్రజలు

# పంటల సాగులో యూరియా వాడకంపై అవగాహన: ఏవో

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులంతా ఈ ఖరీఫ్ సీజన్లో యూరియా డిఏపి లాంటి పోషక విలువలు కలిగిన ఎరువుల వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని రైతు భరోసాకేంద్రంలో బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి రైతులతో సంగమేశ్వర్ రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్లో ఎరువుల వాడకంపై అవగాహన కల్పించడంతోపాటు ప్రస్తుతం రైతాంగానికి అవసరమైన యూరియా అన్ని రైతులు కేంద్రాల్లో రైతులు అందేలాగా ఏర్పాటు చేశామని ప్రభుత్వం యూరియా డిఏపి కొరత లేకుండా చేసే విధంగా చర్యలు చేపట్టే విధంగా ఎరువు కట్టలు ఉన్నాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో అక్కడ ఉన్న వ్యవసాయ సహాయకుని ద్వారా రైతులు తమ ఆధార్ రైతు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ కాపీలు అందజేసి యూరియా ఎరువు కట్టలు పొందవచ్చునని సంగమేశ్వర్ రెడ్డి అన్నారు. కార్యక్రమం అనంతరం మండలంలోని రైతులందరికీ రైతు సహకార సంఘం కార్యాలయాల ద్వారా రైతు భరోసా కేంద్రాల ద్వారా బుధవారం రైతులకు అవసరమైన మేరకు ఎరువు కట్టలను పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టామని సంఘమేశ్వర్ రెడ్డి అన్నారు.






## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

రేపల్లె, మేజర్‌న్యూస్: గర్భిణీ స్త్రీలకు స్కాన్ చేసే సమయంలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి సూచించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో పి సి పి ఎన్ డి టి చట్టం సమీక్ష సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూచట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై చట్ట ప్రకారము చర్యలు తీసుకొంటామని తెలిపారు. అంతే కాకుండా టీనేజ్ బాలికలు తమ యొక్క నడవడిక ఎలా ఉండాలో వారికి కౌన్సెల్లింగ్ ఇవ్వాలని చెప్పారు. స్కాన్నింగ్ సెంటర్లపై డెకాయిట్ ఆఫరేషన్లు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో డిపిఎమ్ఓ డా.మనోజ్ , సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.సముద్రాల రమేశ్ , డా.రేబ్బా జాన్ ప్రసాద్, డా.షేక్ షాహిన్, డా. షేక్ నటేక్, డా.కె రత్న రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ అరుణ, మరియమ్మ రోటరీ క్లబ్ మెంబర్ సక్సేనా తదితరులు పాల్గొన్నారు.





## రైతులకి యూరియా అవుట్ రీచ్‌పై అవగాహన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతులకి యూరియా అవుట్ రీచ్ కార్యక్రమంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాధ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి ఎస్.సువర్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మండలంలో యూరియా లభ్యత, పంటల వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. అదేవిధంగా మరియు పంటలను వేయటం చట్టాన్ని చర్యలు తీసుకుంటామని రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు సమీక్ష యూరియా లబ్బిత మరియు పంపిణీ కార్యక్రమం చేయాలని, పొగాకు వేసే రైతుల లిస్టులను, పంట వేయకుండా ప్రత్యామ్నాయ పంటల పైన రైతులకు అవగాహన కల్పించాలని పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

## దొనకొండలో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల



దొనకొండ, మేజర్‌న్యూస్: దొనకొండ రైల్వే స్టేషన్‌లో ఎక్స్ ప్రెస్ రైళ్లకు నిలుపుదల సౌకర్యం కల్పిస్తూ రైల్వే ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు. గత ఐదు సంవత్సరాలగా దొనకొండలో ఎక్స్ ప్రెస్ రైలు ఆగాక ఇక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందుల గుర్తించి ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలకు ఎంతో కృషి చేసిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డికి దొనకొండ ఎయంసి డైరెక్టర్ శృంగారపు నాగ సుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## పట్నం వెంకట కాశయ్య కుటుంబాన్ని పరామర్శించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: కొనకనమిట్ల మండలం గనివానిపాడు గ్రామంలో అకాల మరణం చెందిన పట్నం వెంకట కాశయ్య కుటుంబాన్ని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు పరామర్శించారు. ఆయన వెంట నాయకులు తదితరులు ఉన్నారు.

## 104లో మద్యం ప్రియుడిని తరలింపు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాలు జరిగి గాయపడిన క్షతగాత్రులను తరలించే 104 సేవలు ప్రస్తుతం మద్యం మత్తులో పడిపోతున్న మద్యంప్రియులను సైతం వైద్యశాలకు తరలించేందుకు 104 తమ సేవలను అందిస్తుంది. కర్లపాలెం మండలంలో మొత్తం 4 మద్యం షాపులు ఉన్నాయి. ఉదయం10 గంటల నుంచి సాయంత్రం 10 గంటల వరకు మద్యం షాపులను తెరచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. మిగతా సమయాలలో షాపుల వెనుక వైపు షాపుకు ఒకరు ఇద్దరుని పెట్టి యథేచ్ఛగా మద్యం అమ్ముతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులకు సైతం వెను కాడడం లేదు. 24 గంటలు మద్యం అందు బాటులో ఉండడంతో మద్యం తాగి మద్యం ప్రియులు రోడ్డు మీద పడిపోతున్నారు. 24 గంటలు అందుబాటులో మద్యం ఉండడం వల్ల ఇటీవల పెదగోళ్లపాలెం మద్యం షాపు వద్ద పేరలికి చెందిన ఓ వ్యక్తి మరణించడం జరిగింది. దీనికి కారణం షాపు తెరవక పోయిన మద్యం అందుబాటులో ఉండడమేనని ప్రజల నుంచి విమర్శలు కూడా ఉన్నాయి. కర్లపాలెం ఓ మద్యం షాపు వద్ద ఈ రోజు ఫుల్ గా మద్యం సేవించి ఓ మద్యం ప్రియుడు పడిపోయారు. పరిస్థితి సీరియస్ గా ఉండడంతో 104 ద్వారా బాపట్ల వైద్యశాలకు తరలించారు. మద్యం షాపుల సమయంలో కాకుండా విడిగా మద్యం అమ్మకాలను సంబంధిత అధికారులు అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## యూరియా కొరతపై వైసిపి ఫేక్ ప్రచారం: ఎంపిపి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని వైసీపీ ఫేక్ రు. ప్రచారం -ఫేక్ ధర్నాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని ఎంపీపీ తాడికొండ శ్రీనివాసరావు, మన్నేపల్లి సొసైటీ అధ్యక్షుడు గొంది రమణారెడ్డి విమర్శించారు. ఎంపీపీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి నాయకులకు ధైర్యం ఉంటే యూరియా కొరత ఎక్కడ ఉందో రైతుల మధ్యలోకి వెళ్లి చూపించాలని సవాల్ విసిరారు పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రెండు నెలలుగా ఒక్క రైతు కూడా యూరియా అందలేదని వ్యవసాయ అధికారుల వద్ద ఎక్కడ కూడా ఫిర్యాదు చేయలేదని చెప్పారు. సూపర్ 6- సూపర్ హిట్ విజయోత్సవం భయపెడుతోంది కాబట్టే వైసీపీ నాటకాలు ఆడుతున్నదని విమర్శించారు. ఇప్పటికైనా వైసీపి నాయకులు ఫేక్ ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రాచకొండ వెంకట్రావు, మాజీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

## అమరవీర జవాన్ అబ్దుల్ హమీద్‌కు ఘన నివాళి



బాపట్ల, మేజర్‌న్యూస్: భారతదేశ సైనికుడు అమరవీర జవాన్ అబ్దుల్ హమీద్ 60వ వర్ధంతి సందర్భంగా బుధవారం బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు గుంటూరు డివిజన్ రైల్వే బోర్డు మెంబర్ పటాన్ రాజేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పటాన్ రాజేష్ మాట్లాడుతూ.. వీర జవాన్ అబ్దుల్ హమీద్ అత్యున్నత పురస్కారం పరమ వీర చక్ర అందుకున్నారు. 1965లో నెహ్రూ మరణం తర్వాత భారతదేశంలో ఉన్న అనిస్థితిని గమనించి పంజాబ్‌లోని టాంకరన్ సమీపంలో చేరుకు తోటలో దాగుకొని అకస్మాత్తుగా పాకిస్తాన్ సైన్యంపై దాడి చేసి పాకిస్తాన్ సైన్యం యొక్క 8 యుద్ధ ట్యాంకర్లను ధ్వంసం చేసి పాకిస్తాన్ సైనికులను భారతదేశంలోనికి ప్రవేశించనీయకుండా అతను ఒక్కడే పోరాటం చేసారు. అలాగే భారతదేశం కోసం ఎంతోమంది సైనికులు తమ పోరాటాన్ని దేశం కోసం ప్రాణాలు అర్పించారని కొనియాడారు. అబ్దుల్ హమీద్ యొక్క ప్రాణ త్యాగం దేశభక్తి మరువలేనిది అని అన్నారు. కార్యక్రమంలో గుంటూరు డివిజన్ రైల్వే బోర్డు మెంబర్ పటాన్ రాజేష్, దేవరకొండ రాము, నర్రా కొండలు, జి.కొండలు, కె.కొం డలు, గేరా చార్లెస్, ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.




## రైతులు నానో యూరియాను వాడవచ్చు

రేపల్లె , మేజర్‌న్యూస్: రైతులు వరి పంట పై రెండు మూడవ డోస్ లు నానో యూరియా ఉపయోగించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు అద్దేపల్లి శ్రీలక్ష్మి సూచించారు. బుధవారం మండలంలోని రేపల్లె అర్బన్ చాటగడ్డ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ రైతులకు ఏ విధమైనటువంటి దిగు టబడిలో వ్యత్యాసం ఉండకుండా యూరియా వేసిన పొలాలు ఎలా ఉంటాయో అలాగే ఉంటాయని తప్పనిసరిగా నానో టెక్నాలజీతో తయారైన యూరియా డిఏపిలను ఉపయోగించాలని కోరారు. రైతులలో ఉన్న అపోహలను తొలగించుకోవాలని అందరికీ కూడా ఎరువులు అందిస్తారని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాలు పిఎసిఎస్ సొసైటీలు ద్వారా రైతులకు యూరియా అందిస్తున్నామని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.




## ఉలవపాడు, కరేడు గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉలవపాడు, కరేడు రైతు భరోసా కేంద్రాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం, భీమవరం గ్రామంలో యూరియా వాడకంలో నియంత్రణ, అధికంగా వాడటం వల్ల వచ్చు నష్టాల గురించి మండల వ్యవసాయాధికారి డి.విజయకుమార్ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ యూరియా అధిక వినియోగం వలన మొక్కలు పొడవుగా పెరిగి బలహీనమవుతాయని ఆకులు ఎక్కువగా పెరిగి గింజలు తగ్గిపోతాయని పురుగులు వ్యాధుల దాడి ఎక్కువ అవుతుందని ఖర్చులు పెరిగి రైతుకు లాభం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమేష్, అరుణ, సురేష్, వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

## యాజలి హైస్కూల్ లో అటలపోటీలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్:కర్లపాలెం మండలం యాజలి జిల్లా పరిషత్ హైస్కూల్ లో మండల స్థాయి అండర్-14,అండర్ -17 పోటీలు నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.సుగుణ మణి ఒక ప్రకటనలో తెలిపారు. 11 వ తేదీన బాలికలకు,12 వ తేదీన బాలురకు పోటీలు జరుగుతాయన్నారు. కబడ్డీ,వాలీబాల్ ,ఖో-ఖో ,షటిల్ ,చెస్ ,యోగా ,షాట్ ఫుట్,లాంగ్ జంప్,డిస్కో త్రో లో ఆటల పోటీలు జరుగుతాయని సుగుణ మణి తెలియజేశారు

# ఉపాధ్యాయుల సమస్యలపై ఏపీటియఫ్ నిరసనను జయప్రదం చేయండి



దర్శి, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యల పరిష్కారం కొరకు ఎ.పి.టి.ఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన నిరసన వారం కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో భాగంగా ఏపీ టి. ఎఫ్ దర్శి మండల శాఖ సబ్ కమిటీ సమావేశం బుధవారం స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయం నందు మండల శాఖ అధ్యక్షులు తూము శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకా జనార్దన్ రెడ్డి హాజరై ప్రస్తుత ప్రభుత్వము అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటినా ఉపాధ్యాయులకు ఆర్థిక సమస్యలను ఏ ఒక్కటి పూర్తి చేయక నిర్లక్ష్య వైఖరి చూపిస్తుందని, నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా డీఏలు మంజూరు చేయడం లేదని, 11 వ పి ఆర్ సి అరియర్స్ ను చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డి.ఎలను మంజూరు చేయాలని, 12వ పి.ఆర్.సిని అమలు చేయాలని, సీపీయస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మెమో 57 ను తక్షణం అమలు చేయాలని, ఏపీటీఎఫ్ నిరసన వారమును ఎపిటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దర్శి మండల శాఖ అధ్యక్షులు తూము శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించి అన్ని రకాల బకాయిలను చెల్లించాలని, ఈహెచ్ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలని, ఐఆర్ ప్రకటించాలని కోరారు. మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని, అనవసర యాప్ లను రద్దు చేయాలని, నూతనంగా ప్రవేశపెట్టిన అసెస్మెంట్ బుక్లెట్ విధానము ఉపాధ్యాయుల బోధనకు ఆటంకం కలిగిస్తుందని రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో దర్శి మండల శాఖ సబ్ కమిటీ సభ్యులు, జిల్లా కౌన్సిలర్లు రంగస్వామి, గొర్రెపాటి వేణు, భోగి రెడ్డి శ్రీను, అమరా శ్రీను, సందు వెంకటేశ్వర్లు, పాణ్యం గోవిందయ్య, నరసింహం, పాణ్యం నజీర్, నాదెండ్ల శ్రీను, ముత్యాల శ్రీను, కంటా శ్రీను, సిహెచ్ రమణయ్య, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.




## పెదగంజాం, నీలాయపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగంజాం గ్రామ పరిధిలో పెదగంజాం, నీలాయపాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ఏవో మాట్లాడుతూ యూరియా కొరతలేదని పలు గ్రామాల్లో సొసైటీలు వద్ద రిటైలర్ డీలర్ల వద్ద రైతు సేవా కేంద్రాల్లో యూరియా నిల్వలు ఉన్నాయని తెలియజేశారు. రసాయనక ఎరువులు వాడకం తగ్గించి సమగ్ర ఎరువులు యాజమాన్యం ద్వారా పంటకు అవసరమైన పోషకాలను సమర్థవంతంగా అందించే సేంద్రీయ జీవ రసాయన ఎరువుల కలయికను ఉపయోగించి నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, లలిత, ప్రియ, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఇంకుడుగుంతల నిర్మాణం పరిశీలన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జాతీయ ఉపాధిహామీ పథకం కింద మండలంలో చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణాలను మండల ప్రత్యేక అధికారి కె.శ్రీనివాసరెడ్డి, ఏపీఓ శ్రీనివాసనాయక్ పరిశీలించారు. బుధవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఇంకుడు గుంతలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎల్ డిఓ మాట్లాడుతూ మండ లంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా గ్రామాల్లో ఇంకుడు గుంతల ఉపయోగంపై ప్రజలకు అవగాహన కల్పించి నిర్మాణాలు త్వరితగతి న పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మృతిరాలి కుటుంబానికి ఆర్థిక సాయం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నగంజాం గ్రామం మహాలక్ష్మి కాలనీలో కొద్దిరోజుల క్రితం నాబూరి శివమ్మ చనిపోయిన సంగతి విదితమే. నాబూరి శివమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం అవటంతో చిన్నగంజాం గ్రామ తెదేపా నేత, మండల వైస్ ఎంపిపి భర్త తుమ్మలపేట శ్రీనివాసరావు శివమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావుతో పాటు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిడుగుపడి ఒకరు మృతి, మరో ఇద్దరికి గాయాలు



కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి పంచాయతీ పరిధిలోని కట్టవారిపాలెం గ్రామంలో గురువారం కురిసిన వర్షానికి పిడుగు పడి ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కట్టవారిపాలెం గ్రామానికి చెందినటువంటి బెజవాడ రామారావు బెజవాడ రమేష్ మామిడిపల్లి లక్ష్మయ్య అనేవారు గ్రామంలోని చెరువులో మేకలు మేపుకునేందుకు వెళ్లగా గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి వారు ముగ్గురు సమీపంలో ఉన్నటువంటి తుమ్మ చెట్టు కిందకు వెళ్లగా ఆ చెట్టు పైన పిడుగు పడి రామారావు అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన ఇద్దరు గాయాలైనాయి. వీరిని వైద్యం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కి తరలించారు.

## విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలి: విన్నకోట



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుఢ్యానికి దోహదపడతాయని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ అన్నారు.. బాపట్ల పట్టణంలో చంగల్రాయుడు తోట లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు.. మొదటి బహుమతి గోపాలం రామస్వామి, తరుపున సంగీత ఏసోబు అందజేశారు రెండో బహుమతి అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆదేశాల మేరకు పసుపులేటి మహేష్ రెండో వ ప్రైస్ ను గెలుపొందిన వారికి అందజేశారు. వాలీబాల్ టోర్నమెంట్లో నాలుగు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బహుమతులు ప్రధానం చేసిన వారు మాట్లాడుతూబీ విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు.


## ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలికి సత్కారం



బేస్తవారిపేట, మేజర్ న్యూస్: జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయు రాలుగా ఎంపికైన ఎం శ్రీదేవికి మండల విద్యా శాఖ అధికారులు ఘనంగా సన్మానించి సత్కరించారు. బేస్తవారిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎం.శ్రీదేవిని జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెప్టెంబర్5న గురుపూజోత్సవ మును పురస్కరిం చుకుని ఒంగోలు స్పందన కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ డిఈఓ కిరణ్ కుమార్ ఎమ్మెల్యే విజయ్ కుమార్ తదితరులు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఒంగోలులో ప్రశంసాపత్రం అందుకున్న ఎం శ్రీదేవిని బేస్తవారిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టాఫ్ సెక్రటరీ ఎస్కే కాశీం అధ్యక్షతన మండల విద్యా శాఖ అధికారులు మధుసూదన్ రెడ్డి, రమణారెడ్డి హెచ్ఎం శ్రీదేవిని ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఫస్ట్ అసిస్టెంట్ ఏ.అనురాధ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది హెచ్ఎం శ్రీదేవిని సన్మానించి సత్కరించారు.

## చక్రధర్‌కు ఘన సన్మానం

దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చక్రధర్ ను ఘనంగా సన్మానించారు. నార్త్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ప్రస్తుతం ఎర్రఓబనపల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ ఉపాధ్యాయ దినోత్సవం లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన చక్రధర్ సేవలను నార్త్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. భగవద్గీత దేవి కొనియాడారు ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు జి. సులోచన, నాగభూషణం, పి. నారాయణ, ముత్యాల శ్రీను షేక్ ఖాషింవలి,షాహినాబేగం పాఠశాల విద్యార్థులు ఘనంగా సత్కరించారు.







## లేఅవుట్‌ల క్రమబద్ధీకరణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: అనధికార లే-అవుట్లును క్రమబద్ధీకరణ చేసికోవాలని బాపట్ల అర్బన్ డవలప్మెంట్ ఆథారిటీ ప్లానింగ్ అధికారి వి. శోభన్ బాబు అన్నారు కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో అనధికార లే-అవుట్లు ,ప్లాట్లు క్రమబద్ధీకరణ కార్యక్రమంపై పంచాయితీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా శోభన్ బాబు మాట్లాడుతూ అనధికారిక లే-అవుట్ వేసిన వారు అక్టోబర్ 24 లోపు దరఖాస్తులు చేసికోవాలన్నారు.లేని పక్షంలో భవిష్యత్ లో ఏ విధమైన భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబడవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## సంపద సృష్టించేది కార్మిక వర్గమే

### సిఐటియు మజుందార్

చీరాల, మేజర్‌న్యూస్: సంపద సృష్టించేది కార్మిక శ్రామిక వర్గము మాత్రమేనని అయితే ప్రధాని మోడీ పెట్టుబడుతారులే సంపద సృష్టిస్తున్నారని చెప్పటం దుర్మార్గమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ అన్నారు.బుధవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో సిఐటియు చీరాల పట్టణ తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలను సిఐటియు సీనియర్ నాయకులు ఐ.వి. ప్రసాద్‌రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సభకు అధ్యక్షవర్గంగా ఎన్. బాబూరావు, ఎం. వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరమ్మ వ్యవహరించారు. ఈ నేపథ్యంలో పి.కాలేషా సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్. మజుందార్ మాట్లాడుతూ కార్మిక వర్గమే సంపద సృష్టిస్తోందని, అయితే ప్రధాని మోడీ మాత్రం పెట్టుబడిదారులే సంపద సృష్టిస్తున్నారని చెబుతున్నారని విమర్శించారు. పెట్టుబడిదారుల లాభాల కోసం పన్నులు తగ్గించడం, బ్యాంకు రుణాలను రద్దు చేయడం జరుగుతుంటే, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని అడిగితే బడ్జెట్ లోటు కారణం చెబుతున్నారని మండిపడ్డారు.కోటీశ్వరులను శతకోటీశ్వర్లుగా మారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తదనంతరం సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం. వసంతరావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా, జి. సుధాకర్, పి. ప్రమీల, వీరాస్వామి, శీలమ్మ, రూన్సీ, పి.కలీశా తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## యూరియా లభ్యతపై రైతులకు అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానికఎంపీడీఓ ఆఫీస్ నందు మండల స్థాయి యూరియా అవుట్ రీచ్ కార్యక్రమం ద్వారా యూరియా లభ్యతపైన రైతులందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. బ్లాక్ బర్లీ పొగాకు పంట నిషేధంపై గ్రామస్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల ప్రత్యేక అధికారి పి.శ్రీనివాస ప్రసాద్, హౌసింగ్, వీఆర్వోలకు, పంచాయతీ కార్యదర్సులకు, రైతు సేవా కేంద్రం సిబ్బందికి యూరియా అవుట్ రీచ్ కార్యక్రమం ప్రతి రోజు ప్రతి గ్రామంలో ఉన్న రైతులకు తెలియజేసి, యూరియా ఎక్కువ వాడటం వలన వచ్చే నష్టాలను రైతులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్.అశోక్ కుమార్ రెడ్డి, ఎంపీడీఓ ఎం.నాసర్ రెడ్డి, ఎంఈఓ బి.మస్తాన్ నాయక్, హౌసింగ్ డిఈ ఎస్‌వి.సురేష్ బాబు, హౌసింగ్ ఏఈ బి.శివ శంకర్, వెలుగు ఏపీఎం రామ యోగయ్య, మండలంలోని గ్రామ రెవిన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలపై అసిస్టెంట్ డైరెక్టర్ ను కలిసిన టీచర్స్ గిల్డ్ నాయకులు బుధవారం సాయంత్రం 5:30 నిమిషములకు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. 16 ఎయిడెడ్ విద్యాసంస్థల పనిచేసే ఉపాధ్యాయులకు శాశ్వత కౌన్సిలింగ్ నిర్వహించాల న్నారు. పర్చూరు జాగర్లమూడి ఇంకొల్లు ఎయిడెడ్ పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించాలని, ప్రభుత్వ విద్యార్థులతో సమానంగా ఎయిడెడ్ విద్యార్థులకు అన్ని రకాల వస్తువులు కల్పించాలని డిమాండ్ చేశారు. సత్వరమే హామీలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ ప్రకాశం జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే. వెంకటరావు, ప్రభాకర్ రెడ్డిలు పేర్కొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కేసు ఫిర్యాదుదారులను బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి : చైతన్య



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీ కేసులో రాజీ చేసుకోమని ఫిర్యాదుదారులు అయిన శావా యల్లమ్మను, తన భర్త చిరంజీవిని, తన చిన్న మామయ్య ఆనందరావుపై వత్తిడి తెస్తూ, కులం పేరుతో దూషిస్తూ బెదిరిస్తున్న చప్పిడి శేషయ్య, కొనురి ధనుంజయుడు, వీరి అనుచరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని మాల యువసేన రాష్ట్ర అధ్యక్షులు చైతన్య డిమాండ్ చేశారు. బుధవారం ఒంగోలులోని ప్రకాశం భవనంలోని గుర్రం జాషువా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. గ్రీవెన్స్ అర్జీలు చేస్తే తాలూకా పోలీసులు కూడా వారికి అండగా నిలుస్తూ ఫిర్యాదుదారులపై తప్పుడు రిపోర్ట్ పంపినట్లు తెలియజేశారు. తాలూకాలో నమోదు అయిన ఎస్సీ, ఎస్టీ కేసులో రాజీ పాడుట లేదని, అధికారం ఉన్న పార్టీ వారి చేత, వత్తిడులు తీసుకువస్తున్న చప్పిడి శేషయ్య కొనురి ధనుజయుడు గల్లా సురేష్ బాబు యామిని వాసు నలుగురుపై పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు సుదర్శి రజిని కాంత్, మాల యువసేన జిల్లా ప్రెసిడెంట్ మేడికొండ మురళి, అంబేద్కర్ యువజన సంగం జిల్లా గోపవరపు రమేష్, బాధితుల్, సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అసభ్యప్రవర్తన కేసులో నిందితుడికి మూడేళ్ళు జైలుశిక్ష, రూ.15 వేలు జరిమానా

ఒంగోలు, మేజర్‌న్యూస్: మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితునికి 3 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.15 వేలు జరిమానాను ఒంగోలు ఫోక్సో కోర్టు విధించింది. పోక్సో కేసులో నిందితుడు శిక్షింపబడుటలో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు. కొమరోలు మండలానికి చెందిన మైనర్ బాలిక తన అమ్మమ్మ ఇంటిలో నివసిస్తోంది. 11.07.2022 ఉదయం సుమారు 11.30 గంటల సమయంలో బాధితురాలు ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో, అదే మండలానికి చెందిన కానే వెంకటేశ్వర్లు (41) ఇంట్లో ఎవరూ లేని సమయంలో లోపలికి వెళ్లాడు. ఆ సమయంలో ముద్దాయి ఒక చేతితో బాలిక నోరుమూసి, ఆమెపై అసభ్యంగా ప్రవర్తించాడు. బాధితురాలి తల్లి ఆ సమయంలో తన తల్లి ఇంటికి వెళ్ళగా, బాత్‌రూమ్ దగ్గర నుండి ఏదో శబ్దం వినిపించడంతో చూడగా, ముద్దాయి తన కుమార్తె నోరు మూసి అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు గమనించింది. ఆమె కేకలు వేయగానే, ముద్దాయి బాధితురాలిని వదిలేసి అక్కడి నుంచి పారిపోయాడు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను పోలీసు అరెస్టు చేశారు. ఈ కేసులో ముద్దాయికి శిక్షపడటంలో కృషిచేసిన ప్రస్తుతం పెద్దారవీడు ఎస్‌ఐ సాంబశివయ్య, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు, కొమరోలు కానిస్టేబుల్ ఏవి సుబ్బారెడ్డి, కోర్ట్ లైజన్ ఏఎస్‌ఐ ఈ.వి స్వామి, కానిస్టేబుల్ ఎం. యల్లమందలను ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

## రాబరీ కేసులో నిందితునికి రెండున్నరేళ్ళు జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాబరీ కేసులో నింధితునికి రెండున్నరేళ్ళు జైలు శిక్ష, రూ.5వేలు జరిమానను జిల్లా కోర్టు విధించింది. 3వ ఏఎంఎం కోర్టు జడ్జీ వి.నవ్యశ్రీ ఈ తీర్పును ఇచ్చారు. ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 3.8.2024 సాయంత్రం సమయంలో ఒంగోలు పట్టణం, అంకమ్మ పాలెంలో నివసిస్తున్న పటాపంజల సుగుణమ్మ (60) అను ఆమె ఇంటికి నిందితుడు ఇల్లు అద్దెకు కావాలని వెళ్లి ముందు రోజు ఇంటి పరిసరాలను పరిశీలించారు. మరుసటి రోజు వచ్చి ఇంటికి అడ్వాన్స్ ఇస్తానని చెప్పి వెళ్లడం జరిగింది. 04.08.2024 మధ్యాహ్నం 12.30గంటల సమయంలో నిందితుడు ఫిర్యాదికి ఫోన్ చేసి అడ్వాన్స్ ఇవ్వడానికి ఇంటికి వస్తున్నానని చెప్పి, ఫిర్యాది ఇంటికి వెళ్లి ఫిర్యాదు ఇంటిలో ఉండగా, నిందితుడు తనతో పాటు తెచ్చుకున్న పదునైన ఆయుధంతో ఫిర్యాదు తలవెనుక కొట్టగా ఆమె స్పృహతప్పి కింద పడిపోవడంతో ఆమె మెడలో ఉన్న బంగారు చైన్ లాక్కుని వెళ్లిపోయాడు. అనంతరం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముద్దాయిని అరెస్ట్ చేసి, కోర్టులో అభియోగ పత్రాలను దాఖలు చేయడం జరిగింది. ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, సీనియర్ ఏపిపి 2ఏఎంఎం కె.కళావతి, కోర్టు హెడ్‌కానిస్టేబుల్ డి.ప్రసాద్‌రావులను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు.

## యూరియా వినియోగం, ఎరువుల లభ్యతపై రైతులకు అవగాహన



చీమకుర్తి,మేజర్‌న్యూస్: మండల స్పెషల్ ఆఫీసర్ టీ.రాజ శేఖర్, తహ శీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, మండల వ్యవసాయాధికారి డి.వి.భాస్కర్ రైతులకు యూరియా వినియోగం, ఎరువుల లభ్యతపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో రసాయనక ఎరువులు వాడకాన్ని తగ్గించి భూసార పరీక్షల ఆధారంగా వాడుకోవాలని పచ్చరొట్ట పైర్లు జీవన ఎరువులు, నానో యూరియా వాడకం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి : ఎస్ఐ



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని వేములపాడు కంభం రోడ్డు నందు బుధవారం వాహనాలను ఎస్సై కె.మాధవరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు హెల్మెట్ ధారణ లేకుండా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. ప్రస్తుతం ఆర్ అండ్ బి రోడ్డు డబల్ రోడ్డు చేస్తున్నందువల్ల డ్రైవర్లు గమనించి వాహనాలు నడపాలని తెలియజేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిని పరిశీలించి ఈ చలానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పంటల ఎరువుల వినియోగంపై అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులు వేసిన పంటలకు అవసరమైన ఎరువులను అందిస్తామని మండలంలో రైతులకు 6టన్నుల యూరియా అందుబాటులో ఉంచుతామని ముఖ్యంగా యూరియా సగభాగం అదేవిధంగా నానో యూరియా(లిక్విడ్)సగభాగం వాడుకునేలా గ్రామాల్లో అధికారులు ప్రజాప్రతినిధులు సచివాలయ సిబ్బంది అవగాహన కల్పించాలని మండల స్పెషలాఫీసర్, డివిజనల్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు మాట్లాడుతూ మండలంలో రైతులకు అవసరమైన యూరియాను అందిస్తామని ప్రభుత్వం నిర్ణయించిన ధరప్రకారం రైతులకు సరఫరా చేస్తామని అవసరమైన రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, వ్యవసాయ అధికారి పి.మధుబాబు, యస్ఐ యం.వి.నాయక్, డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, బొబ్బూరి రమేష్, యన్.సి.మాలకొండయ్య, చెరుకుపల్లె వెంకటరెడ్డి, బత్తుల వెంకటాద్రి, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద అంత్యక్రియలకు ఆర్ధిక చేయూత



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని బలరాం కాలనీలో నివాసం ఉంటున్న పేద కుటుంబానికి చెందిన షేక్ సయ్యద్ జిలాని అనారోగ్యంతో బుధవారం మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన అతడి అంత్యక్రియలు చేయడానికి స్తొమత లేక మృతుడి కుటుంబ సభ్యులు ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ఎకనామికల్ డెవలప్మెంట్ సొసైటీ దృష్టికి తీసుకొని వచ్చారు. దీంతో సొసైటీ జిల్లా కమిటీ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ వలీ వెంటనే స్పందించారు. మృతుడు జిలాని అంతిమ సంస్కారాల కోసం మృతుడి కుటుంబ సభ్యులకు రూ 8000 రూపాయలను అందచేశారు. ఇలాంటి సహాయ కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలని జిల్లా కమిటీ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ వలీ పిలుపునిచ్చారు.

## ఇజ్రాయిల్ మంత్రి భారత్ రాకను నిరశించండి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : పాలస్తీనా, గాజా దేశాలను ధ్వంసం చేస్తూ, అక్కడ ప్రాణ,ఆస్తి నష్టాలను కలిగిస్తూ, దాదాపు 20,000 మంది చిన్నారుల మరణనానికి కారణం అయిన యుద్ధోన్మాది, సామ్రాజ్య వాద నియంత, ఇజ్రాయల్ మంత్రి భారత్‌లో ద్వయిపాక్షిక ఒప్పందాల కోసం భారత్ రావటాన్ని నిరసించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిఎస్ సాగర్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఇజ్రాయిల్ మంత్రి గోబ్యాక్ నినాదాలు ఇచ్చి, నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి పద్మ, పిడియస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు జాలన్న, రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతరావు, దళిత నేత సంపత్ కుమార్, మహిళా సంఘం నాయకురాలు సిహెచ్ పద్మ, అమ్మాజీ, శాంసన్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.